




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

ఆదివారం 28 డిసెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంచిక : 313 | పేజీలు : 8





## పాలన, సంస్కరణలపై విస్తృత చర్చలు

- సీఎస్‌ల జాతీయ సదస్సుపై ప్రధాని మోదీ వెల్లడి
- నిర్మాణాత్మకమైన, సుస్థిరమైన సంప్రదింపుల ప్రక్రియ కేంద్రం-రాష్ట్రాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తోంది
- ప్రస్తుత సదస్సు ఇందుకు దోహదపడుతుంది
- పాలన, సంస్కరణలు తదితర అంశాలపై లోతైన చర్చలు జరిగాయి

3

# కొత్త ఏడాదిలో కొత్త బాస్!



- ఇటు ఏఐసీసీ, అటు తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో చర్చ
- అధికారంలో ఉన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయి నేతను పంపిస్తారంటున్న ఢిల్లీ వర్గాలు
- రాష్ట్ర రాజకీయ పరిస్థితులలో ఇమడలేనని హైకమాండ్‌కు స్పష్టంచేసిన మేడమ్
- మీనాక్షిని మారిస్తే మాజీ సీఎంలు భూపేశ్ బఘేల్, అశోక్ గెహ్లోట్, హరీశ్ రావత్‌లో ఒకరికి చాన్స్?
- ఏఐసీసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మార్చే అవకాశం!
- కొత్త ఏడాదిలో తుది నిర్ణయం తీసుకోనున్న హైకమాండ్

న్యూఢిల్లీ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ త్వరలోనే మారుతున్నారా? పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణకు బడా నేతను ఇన్‌చార్జిగా పంపాలనే యోచనలో హైకమాండ్ ఉందా? 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నాటికి పరిస్థితులను అనుకూలంగా మార్చే రాజకీయ వ్యూహకర్తల అన్వేషణలో ఢిల్లీ పెద్దలున్నారా? పార్టీ వ్యవహారాలపై పట్టు బిగించాలంటే అశోక్ గెహ్లోట్, భూపేశ్ బఘేల్ లాంటి ఉద్దండులు అవసరమవుతారనే భావనలో వారున్నారా? కొత్త ఏడాదిలో జరిగే ఏఐసీసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ మార్పు జరగబోతుందా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీలో ఉన్న ఇబ్బందులు, ప్రొటోకాల్ సమస్య, ఎన్నికలు సమీపించే కొద్దీ తెలంగాణ కాంగ్రెస్ నేతలను సమన్వయపర్చాల్సిన అవసరం వెరసి మీనాక్షి నటరాజన్‌ను తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి బాధ్యతల నుంచి మార్చనున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన అనుభవమున్న అశోక్ గెహ్లోట్, భూపేశ్ బఘేల్, హరీశ్ రావత్‌లలో ఒకరు తెలంగాణ బాధ్యతలు తీసుకుంటారనే చర్చ కూడా వినిపిస్తోంది. దీనికితోడు రాష్ట్రంలో నెలకొన్న పార్టీ పరిస్థితుల నేపథ్యంలో తాను ఇమడలేననే అభిప్రాయాన్ని మీనాక్షి ఢిల్లీ పెద్దల ముందుంచారని సమాచారం. అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో - మిగతా 2లో



## 5 నుంచి ఆందోళన

- ఎంజీ నరేగా రద్దుపై రైతు చట్టాల మాదిరిగా భారీ పోరు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం
- ఇది మరో పెద్దనోట్ల రద్దులాంటిది: రాహుల్
- మోదీ సర్కారు ప్రజాగ్రహాన్ని చూస్తుందన్న ఖర్గే




## గ్రామీణ క్రెడిట్ స్కోర్‌తో అప్పు!?

- 'గ్రామీణ క్రెడిట్ స్కోర్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ రంగ బ్యాంకులను ఆదేశించింది
- 'గ్రామీణ క్రెడిట్ స్కోర్'లో నాన్-క్రెడిట్ డేటాను చేర్చాలనే ఆలోచన కీలకం

3

# మార్పులకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

- రైతుల్ని సంఘటితం చేద్దాం
- ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన
- గ్రామస్థాయిలో 'ఉపాధి' ఉద్యమం నిర్మిద్దాం
- ఇండియా కూటమి పార్టీలతో కలిసి ముందుకెళ్దాం
- జీ రామ్‌జీ చట్టంతో రైతులు, కూలీలకు తీవ్ర నష్టం
- సీడబ్ల్యూసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నరేగా రద్దు.. రాష్ట్రాల నిర్ణయాధికారాన్ని లాక్కోవడమే
- పంచాయతీ వ్యవస్థను బలహీనపరిచే కుట్ర
- 5 నుంచి కాంగ్రెస్ 'నరేగా బచావో' ఉద్యమం



న్యూఢిల్లీ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీ నరేగా)లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై రైతులను సంఘటితం చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ చట్టంతో జరిగే నష్టం గురించి పల్లెపల్లెకూ తిరిగి అన్నదాతలకు అవగాహన కల్పిద్దామని సూచించారు. నరేగాకు మద్దతుగా గ్రామస్థాయిలో పెద్దఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడదామని చెప్పారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి జీవితాన్ని చిన్నాభిన్నం చేసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. "నరేగా స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ - మిగతా 2లో

# టైపిస్టు, షరాఫ్ పోస్టుల రద్దు!

- రిజిస్ట్రేషన్ల శాఖలో కేడర్ స్ట్రెంత్ ఫిక్స్ చేసే యోచనలో ప్రభుత్వం
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా ప్రస్తుత సిబ్బంది వివరాల సేకరణ
- రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల
- వివరాలను ఇవ్వాలని ప్రత్యేక ఫార్మాట్లు పంపిన ఐజీ కార్యాలయం
- డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్, వచ్చే రాబడి ఆధారంగా సిబ్బంది పంపిణీ



హైదరాబాద్

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో మరో కీలక సంస్కరణ అమలు కాబోతోంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఆ శాఖ నిర్వహణ కోసం నిర్ధారించిన కేడర్ స్ట్రెంత్ కొత్తగా ఫిక్స్ కాబోతోంది. అయితే, ఈ కేడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించిన తర్వాత మూస పద్ధతిలో శాఖ మొత్తానికి ఒకే విధంగా కాకుండా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పనిభారానికి అనుగుణంగా సిబ్బందిని పంపిణీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్త కేడర్ స్ట్రెంగ్త్ నిర్ధారణ కోసం ఏ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఎంత - మిగతా 2లో

## 2025: ట్రంప్ నామ సంవత్సరం

- ఈ ఏటి టాప్ 10 న్యూస్ మేకర్స్
- ట్రంప్ నుంచి శుభాంశు దాకా
- ఉత్థాన పతనాల ఎలాన్ మస్క్
- మహిళా శక్తికి ప్రతీకగా కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా
- రికార్డు కలెక్షన్లతో దుమ్ము రేపిన టేలర్ స్విఫ్ట్

3



# సమగ్ర పశు ఆరోగ్య సంరక్షణకు..

**నట్టల నివారణ కార్యక్రమం**

**పశు పెంపకం దారులు సద్వినియోగం చేసుకువాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా/ అక్షర రేఖ) డిసెంబర్ 27 జిల్లా ప్రతినిధి రాసమల్ల మల్లేష్** పాడి పంట లతో పాటు పశు సంపద కూడా ముఖ్యమని...గొర్రెలు, మేకల పెంపకం దారులు వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ ముందు తాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు జిల్లాలో...గొర్రెల, మేకల పెంపకం ప్రధాన జీవనాధారంగా ఉన్న కుటుంబాలకు.... పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమం.... పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు....మాంస ఉత్పత్తి, ఉపాధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మొత్తం 6,25160 ఉన్నాయని...ఇప్పటి వరకు 70 క్యాంపు లను నిర్వహించి...ఇప్పటి వరకు... 1543 మంది రైతులకు చెందిన 198504 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు ని పంపిణి చేశామన్నారు గొర్రెలు, మేకలకు సకాలంలో డివార్మింగ్ మందులు తాపించడం వలన అవి





ఆరోగ్యం గా ఉంటాయని వాటిని పెంచుకునే ప్రతీ ఒక్కరు ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు నట్టల మందు వల్ల పశువులకు కలిగే లాభాలు పశు నట్టల మందు ఇవ్వడం వల్ల ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. బరువు పెరగడానికి సహాయపడి... వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది పశువులు చురుగ్గా ఉండేలా చేస్తుంది మాంస ఉత్పత్తి పెరుగుతుంది బరువు పెరిగిన గొర్రెలు మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయించవచ్చు. ఒక్క గొర్రె సగటున 11.5 కిలోల వరకు అదనపు బరువు పెరిగే అవకాశం ఉంటుంది. గొర్రెల మరణాలు తగ్గుతాయి ముఖ్యంగా పిల్ల గొర్రెల్లో (ల్యాంబ్స్) పురుగుల వల్ల వచ్చే మరణాలు తగ్గుతాయి. రోగబాధ (మోర్బిడిటీ) తగ్గి, మందల స్థిరత్వం పెరుగుతుంది. గొల్ల కులాల ఆదాయం పెరుగుతుంది ఆరోగ్యమైన గొర్రెలు ఎక్కువ ఉత్పాదకత కలిగి ఉండడం తో.. వాటిని అమ్మడం ద్వారా అధిక ఆదాయం వస్తుంది గొర్రెలు, మేకలకు పశు వైద్య నిపుణుల సలహా మేరకు సరైన మోతాదులో, క్రమం తప్పకుండా ఇవ్వడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా.... ముందే పశు వైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలి

## పవన్ కళ్యాణ్ ఫొటోకు పాలాభిషేకం



**జగిత్యాల, డిసెంబర్ 27, అక్షర రేఖ జగిత్యాల రిపోర్ట్ కపిల్** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు ఆధ్వర్యంలో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో భక్తుల అవసరాల నిమిత్తం కొరకు 2000 మంది భక్తులకు సరిపడే దీక్షా విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణానికి 35 కోట్ల 19 లక్షల రూపాయలను టీటీడీ బోర్డు విడుదల చేసిన సందర్భంలో. జగిత్యాల జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో 2025 డిసెంబర్27 శనివారం రోజున జగిత్యాల పట్టణం లోని టవర్ సర్కిల్ దగ్గర ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జన సైనికుడు సట్ట సతీష్. అనుమల్ల రాజశేఖర్ పుప్పాల రెడ్డి. పులి రాము. ఏనుగుర్తి శ్రవణ్ , హైందవ బంధువులు వేముల సంతోష్ దుబ్బా శ్రవణ్. హరీష్ సాయి కృష్ణ. శ్రీధర్. బడే శంకర్. రమేష్ సంతోష్.ధర్మ రాజు. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, డిసెంబర్27, అక్షర రేఖ రిపోర్టర్ కపిల్** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన భూత గడ్డ చిలుకవ్వ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 33 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకవ్వ కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, సర్పంచ్ శేఖర్, సంతోష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేట శ్రీవెంకటేశ్వర స్వామి వారి యుట్యూబ్ ఛానల్, భక్తి పాట ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్





**జగిత్యాల, డిసెంబర్27 అక్షర రేఖ జగిత్యాలటౌన్ రిపోర్టర్ కపిల్** జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట శ్రీవెంకటేశ్వర స్వామి వారి మీద రూపొందించిన భక్తి పాట ను, శ్రీ వెంకటేశ్వర భక్తి యూట్యూబ్ చానల్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భక్తి పాట రూపొందించడానికి కృషి చేసిన పాట రచన సిరికొండ రాజేశం, సింగర్ ప్రభ, సంగీతం సందీప్, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణను మర్యాదపూర్వకంగా కలిసిన ఇటిక్యాల గ్రామ సర్పంచ్



**రాయికల్ మండలం, ఇటిక్యాల గ్రామం,డిసెంబర్27 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ ను హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ ఇటిక్యాల అభివృద్ధి పనుల కోసం నిధులు కావాలని కోరారు.. ఆయన సానుకూలంగా స్పందించారు.. అనంతరం శ్రీనివాసును ఎమ్మెల్సీ సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కడార్ల చంద్రశేఖర్, నాయకులు రుక్కు భాయ్, కోడిపెల్లి స్వామి రెడ్డి, సామల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన 14 వ వార్డ్ మెంబర్



**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం,డిసెంబర్ 27 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** అల్లీపూర్ గ్రామపంచాయతీ 14 వ వార్డ్ మెంబర్ గా యూనానిమస్ అయి మూడవ సారి అల్లీపూర్ వార్డ్ మెంబర్ గా ఎన్నికయిన సుతారి రోజ రాయికల్ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు, అనంతరం సుతారి రోజా మూడవ సారి వార్డ్ మెంబర్ గా ఎన్నికయిన సంధర్భంగా ఎస్సై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు....

# ఎగిరిన ఎర్ర జెండా



**వికారాబాద్ అక్షర రేఖాల డిసెంబర్ 27 :**జిల్లా ప్రతినిధి నర్సిములు భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం తాండూర్ పట్టణంలో ఎర్రజెండను ఎగరవేశారు. అదేవిధంగా వికారాబాద్ పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో జిల్లా నాయకులు విజయలక్ష్మి పండిట్ జెండా ఎగరవేశారు. సిపిఐ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేద ప్రజలకు పేద ప్రజల సమస్యల కోసం పోరాడిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందని 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ చౌరస్తా సమీపంలో తాండూర్ పట్టణ కార్యదర్శి మునీర్ ఎర్రజెండను ఎగరవేశారు. పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్లా, ఏఐటీయూసీ జిల్లా నాయకుల రవీందర్, దస్తప్ప, జిల్లా మహిళా సమైక్య సభ్యులు జగదంబ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే ముగింపు సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని వారు కోరారు.

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం





**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**


**9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి**

**రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం/ఏదులాపురం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్- 27** ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చి దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎలక్షన్స్





**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం డిసెంబర్ 27 2025** ఫిబ్రవరితో గడువు ముగిసి పోనున్న జిహెచ్ఎంసి తో కలిపి మిగతా పట్టణ స్థానిక సంస్థల అన్నిటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని. అది కూడా విద్యార్థుల పరీక్షల సీజన్ మొదలయ్యే లోగానే ముగించాలని నిర్ణయించిన ప్రభుత్వం. ఖమ్మం. వరంగల్ కార్పొరేషన్లను. మహబూబ్నగర్. నల్లగొండ జిల్లాలోని రెండు మున్సిపాలిటీల పాలకవర్గా లకు ఏప్రిల్ వరకు గడు ఉండడంతో వాటిని మినయించుకొని ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉండేం దుకు జనవరి రెండోవారం కల్లా ఓటర్లు జాబితా తయారీకి సన్నాహాలు చేస్తున్న ఎన్నికల కమిషన్


## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**జగిత్యాల, డిసెంబర్27, అక్షర రేఖ జగిత్యాల టౌన్ రిపోర్టర్ కపిల్** జగిత్యాల పట్టణ పరిధిలో 2025 డిసెంబర్ 28ఆదివారం ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు జగిత్యాల 33/11కెవి టౌన్ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్ 1సెక్షన్ పరధిలో రాంబజార్, పురాణిపేట, ఎల్ జి రామ్ లాడ్జి ఏరియా,అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి , సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును , కావున వినియోగదారులుసహకరించగలరు అని కె. గంగారం డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ జగిత్యాల వారు తెలిపారు

## ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్, వార్డు మెంబర్లు

**సర్పంచ్ రూ. 5000 : వార్డు మెంబర్లు రూ. 4500**



**తరిగోప్పుల (అక్షర రేఖ)డిసెంబర్:27** తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వదలబోయిన యాదగిరి గౌడ్ ఆదేశాల మేరకు ,తరిగొప్పుల మండల కేంద్రంలోని బొజ్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని రూపుల తండాకి చెందిన రెడ్యానాయక్ మృతిచెందారు . విషయం తెలుసుకున్న బొజ్యతండ గ్రామ సర్పంచ్ శ్రీమతి సుగుణ బీమానాయక్ వార్డ్ మెంబర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు మృతిని స్వగృహం నందు పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు బొజ్యతండ సర్పంచ్ శ్రీమతి సుగుణ బీమా నాయక్ రూ . 50000, వార్డ్ మెంబర్లు రూ. 4500, మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కత్తుల కొమురయ్య, ఉపాధ్యక్షులు అలపతి నాయక్, తరిగొప్పుల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భీమానాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు కోట్ల అక్రమ వసూళ్ల ఆరోపణలపై కదలిక..

**కరీంనగర్ ఎక్సైజ్ శాఖపై వ్యాపారుల ఆగ్రహం**

**ఉన్నతాధికారులకు ఫిర్యాదుల సన్నాహాలు**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27 అక్షర రేఖ :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మద్యం వ్యాపారుల నుంచి ఏడు కోట్ల రూపాయల అక్రమ వసూళ్ల లక్ష్యంగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. నిన్నటి కథనం వెలుగులోకి వచ్చిన తర్వాత మద్యం వ్యాపారుల్లో ఆందోళనతో పాటు ఆగ్రహం కూడా పెరుగుతోంది. అధికారుల ఒత్తిడిని ఇక భరించలేమంటూ పలువురు వ్యాపారులు సమిష్టిగా పైస్థాయి అధికారులను ఆశ్రయించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. కొంతమంది మద్యం వ్యాపారులు ఇప్పటికే జిల్లాకు సంబంధించిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, కమిషనర్ కార్యాలయాలకు ఫిర్యాదులు పంపే అంశంపై న్యాయ సలహాలు తీసుకుంటున్నారని తెలుస్తోంది. అక్రమ వసూళ్లపై స్పష్టమైన ఆధారాలు, కాల్ రికార్డులు, మెసేజ్‌లు, మౌఖిక ఆదేశాల వివరాలను సమీకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఫిర్యాదు చేసిన వ్యాపారులపై తనిఖీలు, కేసులు, లైసెన్స్ రద్దు వంటి చర్యలతో ప్రతీకారం తీర్చుకుంటారన్న భయంతో చాలా మంది ఇప్పటికీ బహిరంగంగా మాట్లాడేందుకు వెనుకాడుతున్న పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా, జిల్లాలోని కొన్ని మద్యం దుకాణాలపై గత రెండు రోజులుగా అకస్మాత్తుగా తనిఖీలు జరగడం వ్యాపార వర్గాల్లో అనుమానాలకు తావిస్తోంది. నిన్నటి కథనానికి ప్రతిస్పందనగా అధికార యంత్రాంగం "డ్యామేజ్ కంట్రోల్" చర్యలకు దిగిందా? లేక భయపెట్టే వ్యూహంలో భాగంగానే ఈ తనిఖీలా? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. చిన్నచిన్న నిబంధనల ఉల్లంఘనల పేరుతో హెచ్చరికలు ఇవ్వడం, కేసులు నమోదు చేస్తామంటూ హెచ్చరించడం జరుగుతోందని కొందరు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. కొత్త మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన తర్వాత అక్రమ వసూళ్లు ఈ స్థాయిలో పెరగడం వెనుక రాజకీయ, పరిపాలనా రక్షణ ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. "పైస్థాయి నుంచి అనుమతి లేకుండా ఇంత భారీ మొత్తంలో వసూళ్లు సాధ్యమా?" అన్న ప్రశ్న వ్యాపార వర్గాల్లోనే కాదు, సామాన్య ప్రజల్లోనూ చర్చకు దారితీస్తోంది. డబ్బులు ఎవరి చేతుల మీదుగా ఎక్కడికి వెళు న్నాయన్న అంశంపై సమగ్ర విచారణ జరగాలన్న డిమాండ్ ఊపందుకుంటోంది. ఇదే సమయంలో, జిల్లాలోని పలు పౌర సంఘాలు, వ్యాపార సంఘాలు ఈ వ్యవహారంపై



స్పందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అక్రమ వసూళ్ల ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, స్వతంత్ర విచారణకు ఆదేశించకపోతే ఇది కేవలం మద్యం శాఖకే పరిమితం కాకుండా పెద్ద రాజకీయ కుంభకోణంగా మారే ప్రమాదం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏడు కోట్ల అక్రమ వసూళ్ల ఆరోపణలు నిజమైతే, ఇది ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగించే అంశమే కాకుండా, కొత్త మద్యం పాలసీపై కూడా ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీసే పరిణామంగా మారుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తాయన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠగా మారింది.

# ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తున్నాం...

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**12 వేల 500 కోట్లతో వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా**

**8 వేల 600 కోట్లతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం**

**నేలకొండపల్లి మండలం అనంత సాగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం., మంత్రి పొంగులేటి**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ నేలకొండపల్లి, డిసెంబర్ 27** ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పీ.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి అనంతనగర్ లో ఏర్పాటు చేసిన 33/11 కె వి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, కామాంచికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు రాకుండా, వ్యవసాయ అవసరాలు, ప్రజల గృహ అవసరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలని స్థానిక ప్రజా ప్రతినిధి మంత్రి వర్యులు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే మంజూరు చేసి అతి తక్కువ సమయంలోనే నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు రాష్ట్ర ప్రజలపై 8 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేయలేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ప్రతి సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యుత్తు వ్యవసాయానికి ఉచితంగా అందిస్తుందని అన్నారు. 13 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ 96 లక్షల పేద కుటుంబాలకు మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. కోటీ మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలను ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద ప్రజలను మోసం చేస్తే ప్రజా ప్రభుత్వం ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, వీటి నిర్మాణానికి ప్రభుత్వం 22 వేల 500 కోట్ల రూపాయలను కేటాయించిందని ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లకు దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. మహిళల తరపున ఆర్టీసీ సంస్థకు 8 వేల 600 కోట్లు ఖర్చు చేసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 కోట్ల 25 లక్షల రూపాయలతో అనంత సాగర్ లో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, కోటి 75 లక్షల రూపాయలతో కామంచికల్ లో నిర్మించ నున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఒకేరోజు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గత పాలకులు ధనిక రాష్ట్రం తెలంగాణను స్వలాభం కోసం దోచుకుని ప్రజా ప్రభుత్వం పై 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. పేద ప్రజల ముఖాలలో ఆనందం చూడాలని లక్ష్యంతో ఎన్ని కష్టాలు ఉన్న ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమం అమలు చేస్తూనే రోడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు వంటి మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. గత పాలకులు చేసిన మంచి పనులను కొనసాగిస్తూ వాటికి అదనంగా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గురుకులాల్లో పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు చేశామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్.పీ.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురోగతి కోసం పూర్తి చేస్తున్నామని, లోడ్ సమస్యలు ఉన్న ప్రాంతంలో వెంటనే సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామని, అనంత సాగర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను 4 నెలల కాలంలో పూర్తి చేశామని అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో 8 కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను సరి చేశామని అన్నారు. వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన లైన్స్ నిర్మాణం ఎప్పటికప్పుడు చేపడుతున్నామని సిఎండి తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ ల ద్వారా ఎక్కడైనా మరమ్మత్తులు ఏర్పడిన వెంటనే సరి చేస్తున్నామని, వాతావరణ ప్రభావిత సమస్యలు వచ్చినపుడు కూడా అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా పున:రుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో ఎక్కడ సబ్ స్టేషన్ నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన వారం, 10 రోజులలో అవసరమైన స్థల కేటాయింపులు చేయడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అభివృద్ధి సాధించే క్రమంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రైతులకు 620 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, 200 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల 45 వేల పేద కుటుంబాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. నూతనంగా జిల్లాలో ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్, వార్డు దిశగా శిక్షణ కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం డిప్యూటీ సిఎం, మంత్రివర్యులు, కలెక్టర్ కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, హరినాధ బాబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసా చారి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2025లో నేరాల నియంత్రణలో కరీంనగర్ పోలీసుల పురోగతి

**మొత్తం నేరాల్లో 16.84 శాతం తగ్గుదల..**

**మహిళలపై నేరాలు 5 శాతం తగ్గాయి...**

**సైబర్ నేరాల్లో రూ.1.10 కోట్ల రికవరీ...**

**కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27, అక్షర రేఖ:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరంలో నేరాల నియంత్రణలో గణనీయమైన పురోగతి సాధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 2024తో పోలిస్తే 2025లో మొత్తం నేరాలు 16.84 శాతం తగ్గినట్లు సీపీ తెలిపారు. ఘోర నేరాలు 9.09 శాతం తగ్గగా, మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గినట్లు వెల్లడించారు. ఆస్తి నేరాల్లో స్వల్పంగా 3.73 శాతం పెరుగుదల ఉన్నప్పటికీ, వాటి గుర్తింపులో 10 శాతం, రికవరీలో 24 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. రూ.4.11 కోట్ల విలువైన ఆస్తి కేసుల్లో రూ.2.04 కోట్లకుపైగా తిరిగి స్వాధీనం చేసుకున్నామని సీపీ గౌస్ ఆలం చెప్పారు. "ప్రజల సహకారం, కమ్యూనిటీ పోలీసింగ్ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. నేరాలను తగ్గించడమే కాకుండా బాధితులకు న్యాయం చేకూర్చడమే మా లక్ష్యం" అని సీపీ గౌస్ ఆలం పేర్కొన్నారు. 2025లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలు, అలాగే శ్రీరామనవమి, గణేష్ ఉత్సవాలు, బతుకమ్మ, దసరా, రంజాన్, బక్రీద్ వంటి పండుగలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, 2025లో 2,437 ఫిర్యాదులు అందగా 280 కేసులు నమోదు చేసినట్లు సీపీ వివరించారు. కోర్టుల ఆదేశాల మేరకు బాధితులకు రూ.1.10 కోట్లకు పైగా నగదు తిరిగి చెల్లించామని, (సిఇ ఐ) పోర్టల్ ద్వారా 500కు పైగా కోల్పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు చెప్పారు. మహిళలు, పిల్లల భద్రతపై పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీపీ గౌస్ ఆలం అన్నారు. షి టీమ్, భరోసా కేంద్రం,. ఏ హెచ్ టి యు ద్వారా మహిళలపై నేరాలను తగ్గించగలిగామని, మానవ అక్రమ రవాణా కేసుల్లో తొమ్మిది మంది బాధితులను రక్షించినట్లు తెలిపారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, గ్యాంబ్లింగ్‌కు సంబంధించి 58 కేసులు నమోదు చేశామని చెప్పారు. అక్రమ ఇసుక రవాణాపై 170 కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా 2025లో 3.83 లక్షల ఈ-చలాన్ కేసులు నమోదు కాగా, లేజర్ గన్ ద్వారా 17,491 వేగం ఉల్లంఘన కేసులను గుర్తించామని సీపీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో కూడా స్వల్ప తగ్గుదల నమోదైనట్లు చెప్పారు. "భవిష్యత్తులో మరింత ప్రజాస్నేహి పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో కరీంనగర్‌ను సురక్షిత కమిషనరేట్‌గా తీర్చిదిద్దుతాం" అని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లతో పాటు పలువురు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## ముదిగొండ జx నిూx ను పోలీసు శాఖ సిబ్బంది ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎడవల్లి గ్రామ సర్పంచ్ యరకల భారతమ్మ ..

**ఈ కార్యక్రమంలో ముదిగొండ మాజీగ్రూజ బుల్లెట్ బాబు , మాజీ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ నాయకులు యరకల శివ ,పాదర్తి రాంప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.**




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 27** ఎడవల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి గ్రామ సర్పంచిగా ప్రమాణస్వీకారం అనంతరం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ముదిగొండ పోలీస్ స్టేషన్ లో సిఐ మురళిని మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సై అశోక్ హరితను శల్వాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసిన ఎడవల్లి గ్రామ సర్పంచ్ ఎరకల భారతమ్మ పోలీస్ స్టేషన్లో సిబ్బంది అందరిని పలకరించారు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘ సభ్యులు



**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం డిసెంబర్ 27 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో గౌడ కుల సంఘ సభ్యులు జగిత్యాల్లో సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఫిబ్రవరి చివరిలో ఎల్లమ్మ బోనాల కార్యక్రమం ఉన్నందువల్ల ఆహ్వానిస్తూ దానితోపాటు రోడ్డు, హైమాక్స్ లైటు, దేవాలయం కు పరారీ గోడ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించిన గౌడ కుల సంఘ సభ్యులు కార్యక్రమంలో గోడ్డండ్ల రాజ గోపాల్ ,తిరుమల సత్యం బర్ల కిరణ్ కుమార్ గోడ్డండ్ల రాజ శేఖర్ బర్ల గంగాధర్ ం/శీ రాజం పోతుగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల వాసికి డాక్టరేట్



**జగిత్యాల జిల్లా అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 27** జగిత్యాల పట్టణానికి చెందిన అతిథి అధ్యాపకురాలు బద్దపురి సంగీత సన్ రైస్ యూనివర్సిటీ రాజస్తాన్ నుండి ఇస్టియాక్యూ అహ్మద్ ఆధ్వర్యంలో ఏ స్టడీ అఫ్ సెక్యూరిటీ అండ్ ట్రస్ట్ వర్ధనెస్ అఫ్ స్టోరేజ్ మోడల్ ఫర్ క్లౌడ్ కంప్యూటింగ్ ఎనాలిసిస్ అనే అంశం పై 28/11/2025 రోజున డాక్టరేట్ పట్టాను పొందారు. వీరు డాక్టరేట్ పొందటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సాదా బైనామా.... సాగదితే

**మొత్తం దరఖాస్తులు 70 శాతం మాత్రమే ఆర్టీవో లాగిన్ ద్వారా అందులో సగం దరఖాస్తులు మాత్రమే పరిష్కారం అందులో 60 పైగా తిరస్కరణ కొన్ని విషయంలో వేచి చూస్తే ధరణి**



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 26** . మొత్తం దరఖాస్తులు 9,0,0,8,80. నోటీసులు వచ్చే దరఖాస్తులు 900554 . ఆర్డీవో వెళ్లిన దరఖాస్తులు 297851 ఇప్పటికీ ఆమోదించిన సర్వే నెంబరు 118 కామారెడ్డి జిల్లాలో సాదా బాయి నాన్న పరిష్కారం సాగదితే ధరణి కనిపిస్తుంది శాస్త్రీయత పేరుతో మీ దరఖాస్తులు పరిష్కరించేందుకు రూపొందించిన నిబంధనలు అడ్డుగా ఉన్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీటి పరిష్కారానికి హైకోర్టు క్రీమ్స్ గాని ఇచ్చి నాలుగు నెలలు గారి జీతర్వాత కూడా రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కారమైంది సాధపైన దరఖాస్తులు ఇంకా వేరే సంఖ్యలో చేరలేదు మొత్తం తొమ్మిది లక్షల పైగా శాసబైనమా దరఖాస్తులు ప్రింటింగ్ లో ఉండగా ఇప్పటికీ దరఖాస్తు నోటీసులు జారీ చేసిన రెవెన్యూ శాఖ నైటీ పురస్కానికి మాత్రం పెడుతుందని అభిప్రాయం రైతులు వ్యక్తం అవుతుంది తక్కువ శాతం తీరొచ్చుకరణ సాధారణంగా పరిష్కారానికి ఇదే చివరి అవకాశం భూభారతి చట్టంలో వెల్లడించింది అంటే తెలంగాణలో ఇకముందు తెల్ల కాగితాల ద్వారా భూములు జరగవన్నమాట ఇలాంటి పరిస్థితులు చాలా నిచితంగా జరగాల్సిన సాధారణ దరఖాస్తులు పరిష్కారం నమోదయింది అందులోనూ ఎక్కువ శాతం తిరస్కరణ గురవుతున్న రెవెన్యూ వర్గాలే చెబుతున్నాయి ఈనెల 20వ తేదీ నాటి గణకాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 118 సర్వేనెంబర్ పరిధిలో దరఖాస్తులు మాత్రం ఆమోదం ఆమోదించగా 3.65 లక్షలు సర్వే నెంబరు పరిధిలో వచ్చే దరఖాస్తులు తిరస్కరించాలని గణాంకాలు చెబుతున్నాయి జ్యువెలరీ శాఖ దగ్గర ఉన్న ఘనకాల్ ప్రకారం 9,500 దరఖాస్తు ప్రదర్శించారు 2.97 లక్షలు మాత్రమే పరిష్కరించారు అందులో ఆరో శాతం పైగా తిరస్కరించారు అని చెబుతున్న సాదా భైరవ దరఖాస్తులు ఆమోదించేందుకు మూడు ప్రధాన కారణాలు అడ్డంకిగా మారుతుందని రెవెన్యూ వారు గారు చెబుతున్నాయి అమ్మినవారు లేదంటే వారి వారసులు ఇవ్వాల్సిన ఎప్పుడు దశాబ్దానికిదాం తెల్ల కాగితం ద్వారా వ్యక్తి అమ్మాయిలని వారి బానుసులు ఇవ్వాలి రావడం ద్వారా ఇబ్బందిగా మారుతుందని రైతులు వాపోతున్నారు అయితే ఈ ఎఫిరేట్ ఇబ్బందులు అవసరమైతే ఎత్తివేస్తామని ప్రకటన ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఇలాంటి ప్రతి సాధన తమ దగ్గరకు రాలేదని అసలు అవసరమే రాలేదని వివరణ క్షేత్రస్థాయి వర్గం చెబుతున్నాయి దరఖాస్తు ఆమోదించిన మిగిలిన ఆన్లైన్లో తిరస్కరించుమని ఇప్పుడు నిబంధన ఎత్తివేసిన ప్రయోజనం ఉండదని వారు అంటున్నారు ఎప్పుడో కొనుగోలు రాసుకున్న తెల్ల కాగితం లేని వారి దరఖాస్తు కూడా తెరకు తిరస్కరిస్తున్నారు పరిష్కరించినప్పుడు రైతు కబ్జాలు లో ఉన్నారని ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించే చుట్టుపక్కల స్టేట్మెంట్ తీసుకున్న వారు దీంతోపాటు కాలం కూడా చెక్ చేసి అందులో పేరు ఉంటే దరఖాస్తులను ఆమోదించేవారు కానీ ఇప్పుడు కచ్చితంగా ఉండాల్సిందేనని నిబంధనంగా గమనార్ధశీ.

# వార్షిక తనిఖీల్లో భాగంగా రామాయంపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ..

సిబ్బందికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి : జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 27(అక్షర రేఖా న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు రామాయంపేట్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం డీఎస్పీ, సీఐ, ఎస్సైలు పూలమొక్కను అందజేసి ఆయనకు ఆత్మీయంగా స్వాగతం పలికారు.దపోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులు, వాటి నిర్వహణ తీరును, వాటికి సంబంధించిన కేసుల వివరాలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. అలాగే సిబ్బందికి కేటాయించిన పరికరాలు, సర్వీస్ రికార్డులు, స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసుల వివరాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ ప్రజలకు సైబర్ క్రైమ్ మోసాలపై జాగ్రత్తలు, రోడ్ సేఫ్టీ నియమాలు, మహిళల భద్రత, షీ టీం సేవలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా పూర్తి స్థాయిలో సమాచార సేకరణ చేస్తూ ప్రజలతో మరింత మమేకం కావాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వేగంగా, నాణ్యతతో విచారణలు నిర్వహించాలని, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ బాధితులకు అండగా నిలవాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సాయంత్రం వేళల్లో వాహన తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది పిల్లల చదువుల




విషయమై వివరాలు అడిగి తెలుసుకొని, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పిల్లల తల్లిదండ్రులైన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది విధులతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారి వెంట తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసై బాలరాజు, సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 27(అక్షర రేఖా న్యూస్);** శనివారం జిల్లాలోని లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై మెదక్ జిల్లా ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహారీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి.



కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

:తెలంగాణ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి





**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 27(అక్షర రేఖా న్యూస్):** శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల జీవితాలను కాపాడటానికి అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, వాహనాల మెయింటెనెన్స్ లోపాలు ప్రమాదాలకు ప్రధాన కారణాల గా గుర్తించి, బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి లోపాల సమస్యలు లేకుండా చూడాలన్నారు. బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ డ్రైవింగ్ నిషేధించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారు. పాఠశాలలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా వర్క్‌షాప్‌లు, సీపీఆర్ శిక్షణ ఇవ్వాలన్నారు. రోడ్లపై తనిఖీలు, స్పీడ్ గన్‌లు, ఆక్రమణల తొలగింపు చేపట్టాలనీ రోడ్డు భద్రత మాసంలో ర్యాలీలు, పోటీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నెమ్మదిగా నడిపాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పకడ్బందీగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహదారి, ఆర్టీసీ, పోలీసు, రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# మందుల కోసం వెళ్లి మృత్యువాత ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

లచ్చపేట్ లో విషాద ఛాయలు

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 27** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం గ్రామంలో మందుల కోసం వెళ్లిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురాయిడ్ లు అనంత లోకాలకు చేరారు ఈ ఘటన గురువారం మాచిరెడ్డి మండలం లచ్చపేట్ లో చోటుచేసుకుంది గ్రామం చెందిన జక్కుల సాయి మిరుదొడ్డి అజయ్ ప్రాణ స్నేహితులు సాయి ఇటివల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు నాలుగు రోజుల క్రితమే డిశ్చార్జ్ అయ్యాడు మందులు అయిపోవడంతో స్నేహితులు స్నేహితుడు అజయ్ ఫోన్ చేసి రమ్మన్నాడు ఇద్దరు కలిసి మాచారెడ్డి తాండ చౌరస్తా కు వెళ్లి మందులు తీసుకుని తిరిగి ప్రయాణం అయ్యారు దీంతో తీవ్ర గాయాలు పాలయ్యా ఆ ఇద్దరినీ 108 అంబులెన్స్ లో కామారెడ్డి హాస్పిటల్ తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుడు హైదరాబాద్కు ప్రిఫర్ చేశారు మృతులు సాయి అజయ్ ప్రాణ స్నేహితుడు ఒక్కరిని విడిచి ఒక్కరు



ఉండలేరు గ్రామస్తులు అని తెలిపారు ఇద్దరు రోడ్డు ప్రమాదానికి గురై ఒక్కసారి మృత్యువాత పాడడంతో గ్రామసూర్ తీవ్ర ఆవేదానికి లోనయ్యారు చేతికి అందని కొడుకులు నూతించడంతో వారి తల్లిదండ్రులు కన్నీరు అవుతున్నారు లక్ష్మి ఎల్లయ్య తో పాటు ఇద్దరు సోదరిమణులు ఉన్నారు మరో మృతుడు మీతోటి అజయ్ కు సైతం తల్లిదండ్రులకు లక్ష్మీనరసింహులు తోపాటు ఇద్దరు సోదరులు ఉన్నారు మాచరెడ్డి ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసుకున్నారు.

# పంచాయతీలకు ఊరట



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 27** కామారెడ్డి జిల్లాలో సాధారణంగా పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తాయి జనాభా ప్రతిపాదికన కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది అయితే పంచాయతీలకు దీంతో పల్లెలో అభివృద్ధి కుంటుపడింది గ్రామాలకు సరైన ఆదాయం లేక పరిశుద్ధ తగినీటి సరఫరా వీధి దీపాలు నిర్వహణ సహితం చేపట్టలేదు పరిస్థితి ఏర్పడింది ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి అత్యవసర పనులు చేయించారు ఇటీవల పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం కొత్త పాలకవర్గం వచ్చాయి 532 పంచాయతీలు ఉన్నాయి ఇందులో సాధనకి పైన చిన్న పంచాయతీలే పంచాయతీలకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు ఇస్తామని రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ప్రకటన సర్పంచులకు ఎంత ఊరటనిచ్చింది పెద్ద పంచాయతీలకు చిన్న పంచాయతీలకు దాదాపు 30 కోట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి నిధులు లేక నిరసించిన పంచాయతీలకు సర్కార్ తీపి కబుర్లు చెప్పి స్పెషల్ డెవలప్మెంట్ నిధులు ఇస్తామని ప్రకటించారు.

## ఘనంగా వాజ్పేయి జయంతి ఉత్సవాలు లు



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 26** కామారెడ్డి జిల్లాలో తన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి బిజెపి నేతలు ఘనంగా నివాళులర్పించారు గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయం వాజ్పేయి 101వ జయంతి ఉత్సవాలు భాగంగా ఆయన చిత్రపటానికి కేంద్రం మంత్రులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్యే వెంకట్రమణారెడ్డి టీచర్ నేతలు పుష్ప పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అలాగే స్వర్ణ చతుర్దశి పథకాన్ని చతుర్భుజ పథకాన్ని ప్రవేశపెట్టి జాతీయ రహదారులు నిర్మించారని ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా రోడ్లు లేని గ్రామాలకు రాజారులను నిర్మించారని గుర్తు చేశారు రామచంద్ర రావు గారు మాట్లాడుతూ వాజ్పేయి జయంతి దేశవ్యాప్తంగా సుజానంద్ జరుపుకుంటున్న సందర్భంగా వాజ్పేయి పాలన దేశంలో వచ్చిన గొప్ప మార్పులను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని కోరారు రాజకీయాలకు వాజ్పేయి ప్రత్యేక కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..

పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 27(అక్షర రేఖా న్యూస్):** మెదక్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో శనివారం మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వైద్య. రాజు పంతులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణంతో దేవాలయం మారుమోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు.పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలపై అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఉండాలన్నారు. స్వామివారి చల్లని చూపు మెదక్ జిల్లా ప్రజలపై ఉండాలని కోరారు. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు,మాజీ కౌన్సిలర్లు జయరాజ్, మాయ మల్లేశం, నాయకులు లింగా రెడ్డి,నగేష్,మెడిశెట్టి.శంకర్,రుక్మా చారి,అయ్యప్ప స్వాములు, అయ్యప్ప మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్నేహితుని కుమార్తెల పుట్టినరోజు మరియు అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 27** ది. 27-12-2025 శనివారం. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు 30 వ వార్డు కి చెందిన తన మిత్రుడు అంతడుపుల విజయ్ రత్నకుమారి దంపుతుల మొదటి కుమార్తె అధ్విక విజయ్ మరియు రెండవ కుమార్తె అన్విక విజయ్ అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారులు ఇద్దరికి తన దీవెనలు అందించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు సుంకర భద్రా చారీ పాల్గొన్నారు.

## గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు కార్యక్రమం..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 27(అక్షర రేఖా న్యూస్):** శనివారం రోజున శంకరంపేట్ (=) మండలం ు మందాపూర్ గ్రామంలో పశువైద్యాధికారులు ఉచిత నట్టల నివారణ మందులు కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ విజయ్ కుమార్ పాల్గొని గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు తాగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు మేకలకు నట్టలు ఏర్పడితే వాటిలో ఎదుగుదల ఆగిపోతుందని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా నటల నివారణ మందు కార్యక్రమాన్ని చేపడుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమరి రాణి గణేష్, ఉప సర్పంచ్ సంగీత కుమారి శ్రీధర్, ూా యాదగిరి, మరియు రైతులు పాల్గొన్నారు.


# జర్నలిస్టుల హక్కులు కాలరాస్తే చూస్తూ ఊరుకోం...

**అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్స్ ఇవ్వాలి**

**టియూడబ్ల్యూజే (హెచ్ 143) డిమాండ్**

**జిల్లా కలెక్టరేట్ ల ముందు ఆందోళన... డిఆర్ఓ కు వినతి**

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, డిసెంబర్ 27(అక్షర రేఖా న్యూస్):** రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూడబ్ల్యూజే (హెచ్ 143)ఉమ్మడి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి లు విమర్శించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జర్నలిస్టులు మెదక్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి డిఆర్ఓ భుజంగ రావు కు వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని వారు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. మండల స్థాయిలో లక్ష జనాభా పైన ఉంటే గతంలో అదనంగా కార్డులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం మండలానికి ఒక కార్డు, నియోజకవర్గానికి అసలు కార్డులే లేకుండా ఎత్తివేయడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు



కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు.దప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టియుడబ్ల్యూజే (హెచ్ 143)సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్, సంగమేశ్వర్, గోవర్ధన్ రెడ్డి, రహమద్, రాఘవులు, యాదగిరి, కార్తీక్, సోని రాజు, గిరి, శ్రీనివాస్, ఉషయ్య,శేఖర్ గౌడ్, హమీద్, ఆంజనేయులు, రవి, యాదగిరి, వంశీ, సంగమేశ్వర్, చంద్ర శేఖర్, అరవింద్, జయరాజ్, యూసుఫ్, ఇంతియాజ్ అబ్రహం, రాణి,కే. వేణుగోపాల్, జి. భాస్కర్ గౌడ్, చెంది శ్రీనివాస్, పెద్దిగారి నగేష్ గుప్త, వెంకటేష్, టి. నాగరాజు, మచ్చయాదగిరి, డి.నవీన్, శ్రీకాంత్, రఘు, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సాదా భైనామా.... సాగదితే

మొత్తం దరఖాస్తులు 70 శాతం మాత్రమే ఆర్టీవో లాగిన్ ద్వారా అందులో సగం దరఖాస్తులు మాత్రమే పరిష్కారం అందులో 60 పైగా తిరస్కరణ కొన్ని విషయంలో వేచి చూస్తే ధరణి **కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 27**. మొత్తం దరఖాస్తులు 9,0,0,8,80 నోటీసులు వచ్చే దరఖాస్తులు900554 . ఆర్డీవో వెళ్లిన దరఖాస్తులు 297851 ఇప్పటికీ ఆమోదించిన సర్వే నెంబరు 118 కామారెడ్డి జిల్లాలో సాదా బాయి నాన్న పరిష్కారం సాగదితే ధరణి కనిపిస్తుంది శాస్త్రీయత పేరుతో మీ దరఖాస్తులు పరిష్కరించేందుకు రూపొందించిన నిబంధనలు అడ్డుగా ఉన్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీటి పరిష్కారానికి హైకోర్టు క్రీమ్స్ గాని ఇచ్చి నాలుగు నెలలు గారి జీతర్వాత కూడా రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కారమైంది సాధపైన దరఖాస్తులు ఇంకా వేరే సంఖ్యలో చేరలేదు మొత్తం తొమ్మిది లక్షల పైగా శాసబైనమా దరఖాస్తులు ప్రింటింగ్ లో ఉండగా ఇప్పటికీ దరఖాస్తు నోటీసులు జారీ చేసిన రెవెన్యూ శాఖ నైటీ పురస్కానికి మాత్రం పెడుతుందని అభిప్రాయం రైతులు వ్యక్తం అవుతుంది తక్కువ శాతం తీరొచ్చుకరణ సాధారణంగా పరిష్కారానికి ఇదే చివరి అవకాశం భూభారతి చట్టంలో వెల్లడించింది అంటే తెలంగాణలో ఇకముందు తెల్ల కాగితాల ద్వారా భూములు జరగవన్నమాట ఇలాంటి పరిస్థితులు చాలా నిచితంగా జరగాల్సిన సాధారణ దరఖాస్తులు పరిష్కారం నమోదయింది అందులోనూ ఎక్కువ శాతం తిరస్కరణ గురవుతున్న రెవెన్యూ వర్గాలే చెబుతున్నాయి ఈనెల 20వ తేదీ నాటి గణకాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 118 సర్వేనెంబర్ పరిధిలో దరఖాస్తులు మాత్రం ఆమోదం ఆమోదించగా 3.65 లక్షలు సర్వే నెంబరు పరిధిలో వచ్చే దరఖాస్తులు తిరస్కరించాలని గణాంకాలు చెబుతున్నాయి జ్యువెలరీ శాఖ దగ్గర ఉన్న ఘనకాల్ ప్రకారం 9,500 దరఖాస్తు ప్రదర్శించారు 2.97 లక్షలు మాత్రమే పరిష్కరించారు అందులో ఆరో శాతం పైగా తిరస్కరించారు అని చెబుతున్న సాదా భైరవ దరఖాస్తులు ఆమోదించేందుకు మూడు ప్రధాన కారణాలు అద్దంకిగా మారుతుందని రెవెన్యూ వారు గారు చెబుతున్నాయి అమ్మినవారు లేదంటే వారి వారసులు ఇవ్వాల్సిన ఎప్పుడు దశాబ్దానికిదాం తెల్ల కాగితం ద్వారా వ్యక్తి అమ్మాయిలని వారి బానుసులు ఇవ్వాలి రావడం ద్వారా ఇబ్బందిగా మారుతుందని రైతులు వాపోతున్నారు అయితే ఈ ఎఫిరేట్ ఇబ్బందులు అవసరమైతే ఎత్తివేస్తామని ప్రకటన ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఇలాంటి ప్రతి సాధన తమ దగ్గరకు రాలేదని అసలు అవసరమే రాలేదని వివరణ క్షేత్రస్థాయి వర్గం



చెబుతున్నాయి దరఖాస్తు ఆమోదించిన మిగిలిన ఆన్లైన్లో తిరస్కరించుమని ఇప్పుడు నిబంధన ఎత్తివేసిన ప్రయోజనం ఉండదని వారు అంటున్నారు ఎప్పుడో కొనుగోలు రాసుకున్న తెల్ల కాగితం లేని వారి దరఖాస్తు కూడా తెరకు తిరస్కరిస్తున్నారు పరిష్కరించినప్పుడు రైతు కబ్జాలు లో ఉన్నారని ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించే చుట్టుపక్కల స్టేట్మెంట్ తీసుకున్న వారు దీంతోపాటు కాలం కూడా చెక్ చేసి అందులో పేరు ఉంటే దరఖాస్తులను ఆమోదించేవారు కానీ ఇప్పుడు కచ్చితంగా ఉండాల్సిందేనని నిబంధనంగా గమనార్ధశీ.

# బిఆర్ఎస్ వైపు చూస్తున్న రామగుండం ప్రజలు

## బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

**గోదావరిఖని:** సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో పలువురు చేరిక లు.. రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు కెసిఆర్ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురు చూస్తున్నారు. రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి ఈ ప్రాంత(టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇకనుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివృద్ధి పేరిట కూల్చివేతకు




అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన నోటీసు ఇవ్వకుండా ఇబ్బంది పరిస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర్ణయించుకున్నా ఇండ్లు దుకాణాలను తొలగించే అధికారం సింగరేణి కి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళు రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్శ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి ..

**పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 27** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించి, ఖమ్మం రూరల్ మండలం కమాంచికల్ గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్పేయి జయంతి ఉత్సవాలు లు



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఓబుల్ రెడ్డి డిసెంబర్ 27** కామారెడ్డి జిల్లాలో తన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి బిజెపి నేతలు ఘనంగా నివాళులర్పించారు గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయం వాజ్పేయి 101వ జయంతి ఉత్సవాలు భాగంగా ఆయన చత్రపటానికి కేంద్రం మంత్రులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్యే వెంకట్రమణారెడ్డి టీచర్ నేతలు పుష్పా పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అలాగే స్వర్ణ చతుర్దశి పథకాన్ని చతుర్భుజ పథకాన్ని ప్రవేశపెట్టి జాతీయ రహదారులు నిర్మించారని ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా రోడ్లు లేని గ్రామాలకు రాజారులను నిర్మించారని గుర్తు చేశారు రామచంద్ర రావు గారు మాట్లాడుతూ వాజ్పేయి జయంతి దేశవ్యాప్తంగా సుజానంద్ జరుపుకుంటున్న సందర్భంగా వాజ్పేయి పాలన దేశంలో వచ్చిన గొప్ప మార్పులను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని కోరారు రాజకీయాలకు వాజ్పేయి ప్రత్యేక కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## యడవల్లి రాంరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ డిసెంబర్ 27** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రాంరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది : కేటీఆర్

**మహబూబాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓడిన వారికి, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన గౌరవ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు శుభాకాంక్షలు. గెలిచిన వారికేగాక అధికార పార్టీ డబ్బును, ఆగడాలను ఎదిరించి తక్కువ ఓట్ల తేడాతో ఓడిన బీఆర్ఎస్ తరఫు సర్పంచ్ అభ్యర్థులకు కూడా అభినందనలు తెలియజేస్తున్నా. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం అలుపెరగకుండా కృషిచేసిన కార్యకర్తలకు కూడా నా అభినందనలు. సాధారణంగా సర్పంచ్ ఎన్నికలకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వస్తాయి. అధికార పార్టీకి ఓటస్తే తమ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లు ఆలోచిస్తారు. కానీ ఇయ్యాల తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ తరఫు అభ్యర్థులు కూడా విజయాలు సాధించారు' అన్నారు.'సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డంపెట్టుకుని తిమ్మినిబమ్మిని చేసే ప్రయత్నం చేసింది. స్వల్ప తేడాతో బీఆర్ఎస్ గెలిచిన చోట్ల రీ కౌంటింగ్ పేరు చెప్పి ఫలితాలను తారుమారు చేసింద్రు. కొన్ని ప్రాంతాల్లో ముందుగా బీఆర్ఎస్ గెలిచినట్లు చెప్పి.. తర్వాత కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, దాదాపు అన్ని జిల్లాల్లో ఇలాంటివి జరిగాయి. కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ మంచి ఫలితాలు రాబట్టిందంటే ప్రజల్లో మార్పు

# కొత్త ఏడాదిలో కొత్త బాస్!

-మొదటిపేజీ తరువాయి

తలెత్తుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకునే తనను ఇంచార్జి బాధ్యతల నుంచి తప్పించాలని పార్టీ హైకమాండ్‌ను మీనాక్షి కోరినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. క్షేత్రస్థాయి నుంచి పార్టీ పటిష్టత కోసం కొన్ని కఠిన, కీలక నిర్ణయాలు అమలు చేయాలని భావించినా, క్షేత్రస్థాయిలో అందుకు అనుగుణంగా లేని పరిస్థితులు, నేతల నుంచి కొరవడిన సహకారం నేపథ్యంలో ఇంచార్జి బాధ్యతల నుంచి తప్పుకునేందుకే ఆమె మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది.

**ఫైర్‌బ్రాండ్‌గా ఎంట్రీ దొరికినా..**

ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్ర కాంగ్రెస్ బాధ్యతలను చేపట్టిన మీనాక్షి తొలి నుంచి పార్టీపై తనదైన ముద్రను వేసే ప్రయత్నం చేశారు. పార్టీ విషయంలో అత్యంత నిక్కచ్చిగా వ్యవహరిస్తారనే పేరును ఆమె వచ్చీ రావడంతోనే తెచ్చుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఓటమికి గల కారణాలను విశ్లేంచారు. రాష్ట్ర, క్షేత్రస్థాయి నాయకత్వానికి మధ్య విపరీతమైన గ్యాప్ ఉందనీ గుర్తించి దానిని చక్కదిద్దే పని మొదలుపెట్టారు. ఆమె ఎన్ని ప్రయత్నాలు చేసినా చాలా జిల్లాల్లో నేతల మధ్య సమన్వయం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో పాత కేడర్‌కు ప్రాధాన్యత, వరంగల్ జిల్లా, పఠాన్‌చెరు నియోజకవర్గాల కొట్లాట లాంటి వ్యవహారాల్లో రాష్ట్ర పార్టీ అవలంబించిన విధానాలు ఆమె అసంతృప్తికి కారణమయ్యాయనే చర్చ జరుగుతోంది. టెండర్ల విషయంలో మంత్రుల మధ్య విభేదాలు బయటపడటం, ఈ వ్యవహారంలో కనీసం మందలింపు కూడా లేకుండా సులువుగా సమస్యను పరిష్కరించామనే భావనను కలిగించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర నాయకులు వ్యవహరించిన తీరు పార్టీ కేడర్‌లో తన పట్ల ఉన్న గౌరవాన్ని పోగొట్టాయనే అభిప్రాయంతో ఆమె ఉన్నట్టు సమాచారం.

దీన్ని చక్కదిద్ది కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుందామని భావించినా, రాష్ట్ర నేతల్లో కొందరు ఒకవైపు, మరికొందరు ఇంకోవైపు ఉండటంతో ఆమె ఎలాంటి నిర్ణయాలు అమలు చేయలేకపోయారు. పార్టీ పదవుల నియామకంలో తానొకటి తలిస్తే రాష్ట్ర నేతలు మరొకటి అవలంబించడం ఆమెకు ఇబ్బందిగా మారింది.

ఫైర్‌బ్రాండ్‌గా ఎంట్రీ దొరికినా ఏడాది తర్వాత అసలు తానున్నానో లేనో అనే భావన పార్టీ కేడర్‌లో వచ్చిందని, తనను తెలంగాణకు పంపిన ఉద్దేశం నెరవేరనప్పుడు ఎక్కువ కాలం ఆ బాధ్యతలు నిర్వర్తించడం మంచిది కాదనే అభిప్రాయంతోనే ఆమె తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నారనే గుసగుసలు ఏఐసీసీ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

**అధికారంలో ఉన్న చోట ఈజీ కాదనే...**

పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ప్రభుత్వంతో సమన్వయం చేయడం అంత ఈజీ పనికాదని ఏఐసీసీ పెద్దలు సైతం గ్రహించినట్లు ఢిల్లీ వర్గాలంటున్నాయి. గతంలోనూ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రులను ఇంచార్జులుగా పంపేవారు., దిగ్విజయ్‌సింగ్, గులాం నబీ ఆజాద్ తదితరులు పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయపరచే విషయంలో చాలా కీలకంగా వ్యవహరించే వారు. పార్టీపై పట్టుపోకుండా ముందుకు నడిపించే వారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నేపథ్యంలో వీరికి ప్రొటోకాల్ సమస్య కూడా ఉండేది కాదు. కానీ పార్టీ పరంగా పెద్ద హోదాలో ఉన్న మీనాక్షికి, ప్రభుత్వంలోని పెద్దలకు నడుమ ప్రొటోకాల్ సమస్య కూడా తలెత్తుతోంది.

**ఆ ముగ్గురిలో ఎవరు?**

మీనాక్షి స్థానంలో మాజీ సీఎంలు భూపేశ్ బఘేల్ (ఛత్తీస్‌గఢ్), అశోక్ గెహ్లాట్ (రాజస్తాన్), హరీశ్ రావత్ (ఉత్తరాఖండ్)లో ఒకరిని తెలంగాణకు కొత్త ఇన్‌చార్జిగా పంపిస్తారనే చర్చ జరుగుతోంది. ఇందులో బఘేల్‌కు ఎక్కువ అవకాశాలున్నాయని అంటున్నా.. ఆయన ప్రస్తుతం పంజాబ్ బాధ్యతలు చూస్తున్నారు. ఆ రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత కలహాలు అదుపులోకి వచ్చేలా, ఎన్నికలకు ముందే వ్యూహాలను అమలు చేసే బాధ్యతలు ఆయ నపై ఉన్నాయి. ఈ నేపథ్యంలో బఘేల్‌కు రాష్ట్ర బాధ్యతల అప్పగింతపై ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. రాజస్తాన్‌లో యువనేత సచిన్ పైలట్ ను హైలైట్ చేయాలని భావిస్తున్న కాంగ్రెస్.. సీనియర్ నేత అశోక్ గెహ్లాట్‌ను అక్కడి నుంచి పూర్తిగా వేరుచేయాలని భావిస్తోంది.

ఆయనను తెలంగాణకు పంపితే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు మీనాక్షిని మహారాష్ట్రకు ఇన్‌చార్జిగా పంపే అవకాశాలున్నాయని అంటున్నారు. వీటన్నింటిపై కొత్త ఏడాదిలోనే నిర్ణయాలు ఉంటాయని ఏఐసీసీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

మీనాక్షి మార్పుపై రాష్ట్ర కాంగ్రెస్‌లో కీలక నేత ఒకరిని 'సాక్షి' ప్రశ్నించగా ముఖ్యమంత్రిగా పనిచేసిన వారిని ఇన్‌చార్జిగా పంపుతారనే చర్చ కొంతకాలంగా ఉందని, అయితే ఇప్పట్లో మీనాక్షిని మారుస్తారని తాను అనుకోవడం లేదని చెప్పడం గమనార్హం.

# టైపిస్టు, షరాఫ్ పోస్టుల రద్దు!

-మొదటిపేజీ తరువాయి

మంది అవసరమవుతారన్న వారి వివరాలను పంపాలని ఐజీ కార్యాలయం జిల్లా రిజిస్ట్రార్లను కోరింది.

వాస్తవానికి రాష్ట్రంలోని 143 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో దాదాపు 1,170 మంది సిబ్బంది అవసరమవుతారని 20 సంవత్సరాల క్రితం అంచనా వేసి కేడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించారు. అందులో ప్రస్తుతం 900 మంది మాత్రమే పనిచేస్తుండగా, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన కొందరిని నియమించుకుని పని వెళ్లదీస్తున్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, మహారాష్ట్రలతో పోలిస్తే తెలంగాణలో స్టాంపుల శాఖలో పనిచేస్తున్న సిబ్బంది చాలా తక్కువగా ఉందని ఆ శాఖ వర్గాలంటున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో మన రాష్ట్రం కంటే తక్కువ డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, రెవెన్యూ కూడా తక్కువ వస్తుందని, అయినా ఆ రాష్ట్రంలో 5వేల మందికి పైగా సిబ్బంది పనిచేస్తున్నారని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ కేడర్ స్ట్రెంగ్త్‌ను పెంచాల్సిన అవసరం ఉందని అంటున్నాయి. ఇక, పనితీరు విషయానికి వస్తే గతంలో బిజీగా ఉండే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇప్పుడు పని భారం తగ్గింది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ శివార్లలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పని భారం పెరిగింది. అయినా ఆయా కార్యాలయాల్లో గతంలో ఎప్పుడో మంజూరు చేసిన సిబ్బందితోనే కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో సిబ్బంది పంపిణీని పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి యోచిస్తున్నారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పద్ధతికి శ్రీకారం చుట్టిన ఆయన పనికి అనుగుణంగా సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

**సిబ్బంది వివరాలు పంపండి..**

ఈ నేపథ్యంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పంపాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు ఇటీవల జిల్లా రిజిస్ట్రార్లను ఆదేశించారు. ఈ మేరకు రెండు ఫార్మాట్లను క్షేత్రస్థాయికి పంపారు. అందులో గత రెండేళ్ల కాలంలో జరిగిన డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్, రాబడి వివరాలను ప్రాతిపదికగా తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, షరాఫ్‌లు, డ్రైవర్లు, ఆఫీస్ సబార్డినేట్ల వివరాలను పంపాలని, రెవెన్యూకు అనుగుణంగా అవసరమైన కేడర్ స్ట్రెంగ్త్ ఎంతో ప్రతిపాదించాలని కోరారు. కాగా, ఇప్పటికే కేడర్ స్ట్రెంగ్త్‌లో భాగమైన టైపిస్టులు, షరాఫ్ పోస్టులను రద్దు చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కంప్యూటర్ యుగంలో వీరి సేవలు పెద్దగా అవసరం లేనందున ఈ నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. ఇక, మరో ఫార్మాట్‌లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలు, ఆ పోస్టులు అసలు ప్రభుత్వం మంజూరు చేసిందా లేదా?, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల పేర్లు పంపాలని సూచించారు. ఉద్యోగులు లేకుండానే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల నిర్వాహకులు తప్పుడు వివరాలిచ్చి వారి పేరిట వేతనాలను తీసుకుంటున్నారనే ఆరోపణల నేపథ్యంలో తమ శాఖలో నిజంగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల లెక్క తేల్చేందుకే ఈ వివరాలు తీసుకుంటున్నారన్న చర్చ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో జరుగుతోంది.

# ఎయిమ్స్ స్థాయికి నిమ్స్!

హైదరాబాద్

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్)లో అత్యాధునిక వైద్యసేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి.. ఢిల్లీ ఎయిమ్స్ స్థాయిలో నిమ్స్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపీట వేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్‌కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్, సీఎస్ఆర్ తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో మరిన్ని పడకల ఏర్పాటుకు అదనపు భవనాలు నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఇవి పూర్తయి.. మరో రెండు వేల పడకలు సమకూరనున్నాయి. నాలుగు బ్లాకుల్లో ఒకేచోట సేవలు అందనున్నాయి. ప్రతి విభాగానికి కృత్రిమ మేధ(ఏఐ) అనుసంధానించే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం ల్యాబ్ టెస్టుల్లో ఏఐని వినియోగిస్తున్నారు. ఇందులో హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ, ఐఐటీలు భాగస్వాములయ్యాయి. థలసీమియా, సికిల్‌సెల్ ఎనీమియా వంటి రక్త సంబంధిత జబ్బుల చికిత్సకు.. నిమ్స్‌ను రాష్ట్రంలోనే ఏకైక సెంటర్ ఫర్ ఎక్సలెన్స్(నోడల్ కేంద్రం)గా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.

**ఇంటి నుంచే ఓపీ తీసుకునేలా..**

ఓపీ ఏటా సుమారు 20% పెరుగుతుండడంతో ఆ సేవలను మెరుగుపరుస్తున్నారు. సీనియర్ సిటిజన్స్, సింగరేణి, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. జనరల్ కౌంటర్లలో కూడా ఆరోగ్యశ్రీ రోగులకు టోకెన్లు ఇస్తున్నారు. ఓపీ యాప్ కూడా సిద్ధమవుతోంది. దీని ద్వారా ఇంటి నుంచే అపాయింట్‌మెంట్ తీసుకోవచ్చు. ఓపీ కోసం ఆసుపత్రిలో 2 కియోస్కులు పెట్టారు.



**కొత్తగా డీఎస్ఏ ల్యాబ్**

నిమ్స్‌లో ప్రస్తుతం 34 విభాగాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందిస్తుండగా.. కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ.. అక్కడితో పోల్చితే నాలుగోవంతు తక్కువ ఫీజుకే చికిత్స చేస్తున్నారు. కొత్తగా రూ.12 కోట్లతో డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియోగ్రఫీ(డీఎస్ఏ) ల్యాబ్ ఏర్పాటు చేశారు. అంతర్గత బ్లీడింగ్ నివారణ, కొన్ని రకాల క్యాన్సర్ చికిత్సలకు ఈ ల్యాబ్ అవసరం. రూ.8 కోట్లతో ఆధునిక ఎంఆర్ఐ యంత్రం కూడా అందుబాటులోకి వచ్చింది. క్యాథ్‌ల్యాబ్, డయాలసిస్, స్కిల్ ల్యాబ్, న్యూరో సర్జరీ, యూరాలజీ విభాగాల్లోనూ కొత్త పరికరాలను సమకూర్చారు. ఇలా కేవలం పరికరాల కోసమే దాదాపు రూ.80 కోట్లు వెచ్చించారు.

**పిల్లల్లో మూర్ఛ వ్యాధి నివారణకు..**

కొత్తగా 18 పడకలతో ఆధునిక పీడియాట్రిక్ మూర్ఛ వ్యాధి యూనిట్, న్యూరో సర్జరీలో ఎండోస్కోపీ సర్జికల్ సిస్టమ్, రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, గ్రీన్ డయాలసిస్ యూనిట్, నెఫ్రాలజీలో డీఎస్ఏ ల్యాబ్, 20 పడకలతో కొత్త సీటీ ఐసీయూ,పెద్దల్లో వచ్చే మూమెంట్ డిజార్డర్ క్లినిక్, రక్త వ్యాధులకు ప్రత్యేకకేంద్రం, క్యాన్సర్ చికిత్స కోసం ఆధునిక హైపెక్ మిషన్, క్యాథటర్‌తో గుండె కవాటాల మార్పు చికిత్సలు అందుబాటులోకి తెచ్చారు.

**అదనపు సూపర్ స్పెషాలిటీ సేవలు**

సూపర్ స్పెషాలిటీ కింద కొత్తగా పీడియాట్రిక్ కార్డియాలజీ, పీడియాట్రిక్ నెఫ్రాలజీ, పీడియాట్రిక్ రుమటాలజీ, ఇంటర్‌వెన్షనల్ రేడియాలజీ, క్రిటికల్ కేర్ మెడిసిన్, న్యూరో అనస్థీషియా, హెడ్ అండ్ నెక్ ఆంకాలజీ, ఆంకో పాథాలజీ లాంటి సేవలు లభిస్తున్నాయి. వాటికి అనుసంధానంగా ఎంసీహెచ్, డీఎం, డీఎన్‌బీ కోర్సులు ప్రవేశపెట్టనున్నారు.

## మార్పులకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

-మొదటిపేజీ తరువాయి

చట్టంతో దేశంలోని రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, కూలీలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడంతో గ్రామీణ పేదలు పని కోల్పోయే ప్రమాదముంది. నరేగాకు మద్దతుగా.. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా రైతులను సంఘటితం చేయాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దేశంలోని 9 రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని విపక్ష పార్టీలు అధికారంలో ఉన్నాయని, వారందరినీ కలుపుకొని వెళుతూ నరేగాకు మద్దతుగా పెద్దఎత్తున ఉద్యమించాలని సూచించారు.

**కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లపై కుట్ర**

కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేస్తోందని, పాత చట్టాలకు పాతరేస్తూ, కొత్త చట్టాలను రూపొందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పక్షాన నిలుస్తున్న దళితులు, గిరిజనులు, మైనార్టీలను టార్గెట్ చేస్తోందని, ఆయా వర్గాలు ఎన్నికల్లో పాల్గొనకుండా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. "సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) పేరుతో గిరిజనులు, దళితులు, మైనార్టీలను టార్గెట్‌గా చేసుకుని వారి ఓట్లను తొలగిస్తోంది. తమకు వ్యతిరేకంగా ఉండే వర్గాలను టార్గెట్‌గా చేసుకుని వారి ఓట్లను తొలగిస్తోంది. తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందుతోంది" అని మండిపడ్డారు. ఓట్ చోరీపై జాతీయస్థాయిలో కాంగ్రెస్ చేసిన ఉద్యమానికి అనూహ్య మద్దతు లభించిందని గుర్తు చేశారు. ఈ ఉద్యమంతో దళితులు, గిరిజనులు, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి మరింత దగ్గరయ్యారని అన్నారు. సర్‌తో దళితులు, గిరిజనులు, మైనార్టీల్లో మద్దతు మరింత పెరిగినట్టే.. నరేగా ఉద్యమంతో రైతులు పూర్తిగా కాంగ్రెస్ పక్షాన చేరతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనలను కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతోపాటు మిగిలిన సభ్యులు ఆసక్తిగా విన్నారు.

**సోనియా, రాహుల్‌తో రేవంత్ మాటామంతీ**

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొంతసేపు ముచ్చటించారు. సీడబ్ల్యూసీ సమావేశం కోసం శుక్రవారం రాత్రికే ముఖ్యమంత్రి ఢిల్లీకి చేరుకున్నారు. తుగ్లక్ రోడ్డులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసం నుంచి నేరుగా బయలుదేరి శనివారం ఉదయం 10.30 గంటలకు ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే అక్కడి ప్రవేశ ద్వారం వద్ద సోనియా గాంధీ కోసం రాహుల్ నిరీక్షిస్తున్నారు. రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లగానే రాహుల్ గాంధీ ఆప్యాయంగా పలకరించారు. దాదాపు 10 నిమిషాలకు పైగా వారిరువురూ ముచ్చటించారు. అంతలోనే అక్కడికి సోనియా రావడంతో ఇద్దరూ ఎదురెళ్లి ఆమెకు స్వాగతం పలికారు. ఆ తర్వాత మరో 5 నిమిషాలపాటు సోనియా, రాహుల్‌తో రేవంత్ రెడ్డి ముచ్చటించారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, ఖాళీగా ఉన్న రెండు మంత్రివర్గ స్థానాలపై రాహుల్‌తో రేవంత్ రెడ్డి మాట్లాడినట్లు సమాచారం.

## కాళేశ్వరంపై చూపిన శ్రద్ధను పాలమూరుపై చూపలేదు


నాగర్‌కర్నూల్



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చూపిన శ్రద్ధను పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై చూపలేదని, కాళేశ్వరం తరహాలో ఈ ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టించలేదని ఆరోపించారు. ఈ కారణంగానే కృష్ణా జలాల్లో 90 టీఎంసీల నీటి వాటాపై హక్కును పొందలేకపోయామన్నారు. నిర్దేశించిన కాలంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి ఉంటే కచ్చితంగా తెలంగాణకు 90 టీఎంసీల నీటి వాటా దక్కేదని తెలిపారు. ఈ విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లాకు కృష్ణా జలాల వినియోగంలో జరిగిన అన్యాయం.. కాంగ్రెస్ పాలనలోనూ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో లెక్కలేనంత అవినీతి జరిగిందని ఆరోపించారు. నాటి మంత్రి హరీశ్‌రావు నిర్వాకంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఇప్పటికీ మూడే మోటార్లు పని చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత శనివారం నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో పర్యటించారు. వట్టెం రిజర్వాయర్‌ను పరిశీలించి.. రిజర్వాయర్ సామర్థ్యం, నిర్వాసితులకు అందిన పరిహారంపై ఆరా తీశారు. ఆ తర్వాత నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఎల్లూరులో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వరద జలాల ఆధారంగా నల్లమల సాగర్‌ను నిర్మిస్తున్నామంటూ ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలతో తెలంగాణ ప్రాజెక్టులకు ముమ్ముందు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో డైవర్షన్‌ల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి కరప్షన్‌కు తెరలేపుతున్నారని ఆరోపించారు. కొద్దిపాటి నిధులు కేటాయిస్తే పూర్తయ్యే పథకానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్లలో ఈ పథకంలో రెండు తట్టల మట్టి కూడా తీయలేదని దుయ్యబట్టారు.

## గత సర్కార్ రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసింది

నేలకొండపల్లి



గత పాలకులు ప్రజలపై రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం మోపినా.. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లో రూ.2.25 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శనివారం ఆయన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ప్రతీ సంవత్సరం రూ.13,500 కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. 96 లక్షల పేద కుటుంబాలకు మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని వివరించారు. గత సర్కారు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తే.. తాము ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు కేటాయించామని వెల్లడించారు. సన్న ధాన్యానికి దేశంలో ఎక్కడా లేని విధంగా క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ధనిక రాష్ట్రమైన తెలంగాణను గత పాలకులు దోచుకుని రూ. 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని విమర్శించారు. పేదల ముఖంలో ఆనందం చూడాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.

# 2025: ట్రంప్ నామ సంవత్సరం

కాలం నిజంగానే మాయల మరాఠీ. రెప్పపాటే అనిపిస్తుంది గానీ చూస్తుండగానే శరవేగంగా సాగిపోతుంది. ఆ క్రమంలో మరో ఏడాది కాలగర్భంలో కలిసిపోనుంది. మంచీ చెడుల మిశ్రమ అనుభూతులు పంచి 2025 త్వరలో వీడ్కోలు చెప్పనుంది.

ఈ సంవత్సరంలో ఎంతోమంది ప్రముఖులు మెరుపులు మెరిపించారు. కొందరు మరకలు అంటించుకుని తల దించుకున్నారు. ఇంకొందరు అనన్య సామాన్యమైన సాహసాలు, రికార్డులతో ప్రముఖుల జాబితాలో చేరిపోయారు. అలా 2025లో వార్తల్లో వ్యక్తులుగా నిలిచి అందరి నోళ్లలోనూ నానిన టాప్ 10 ప్రముఖుల గురించి ఒకసారి చూద్దాం...

తంపులమారి (డొనాల్డ్ ట్రంప్)

నిస్సందేహంగా 2025 ట్రంప్ నామ సంవత్సరమే అని చెప్పాలి. మీడియా వ్యతిరేకత, దుష్ప్రచారాల మోత తదితరాలను సమర్థంగా కాచుకుంటూ 78 ఏళ్ల లేటు వయసులో రెండోసారి అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టి ఔరా అనిపించారు. కానీ ఈ ఏడాది మొదట్లో పీఠమెక్కింది మొదలు రోజుకో ఆకస్మిక నిర్ణయంతో దేశాల గుండెల్లో అక్షరాలా రైళ్లు పరుగెత్తించారు. ముఖ్యంగా ఆయన ఎడాపెడా బాదిన టారిఫ్‌ల ధాటికి భారత్ తో సహా చాలా దేశాలు ఉక్కిరిబిక్కిరే అయ్యాయి. అయితే వాటిని అంతే వేగంగా తగ్గించడం, రద్దు చేయడం వంటి చర్యలతో ట్రంప్ నవ్వులపాలు కూడా అయ్యారు.

అమెరికాతో పరువుతో పాటు అగ్ర రాజ్య అధ్యక్ష పీఠం హుందాతనాన్నీ తన ప్రవర్తనతో పలుమార్లు పలుచన చేశారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాక్ ఘర్షణలను తానే ఆపానని ఇప్పటికి కనీసం 75 సార్లకు పైగా ప్రకటించుకున్నారు. భారత్ నిర్ద్వంద్వంగా ఖండించినా, పాక్ కాళ్లబేరానికి వచ్చినందుకే కాల్పుల విరమణ జరిగిందని స్పష్టం చేసినా పట్టించుకోలేదు.

ఈ విషయంలో సెంచరీ కొట్టడమే ట్రంప్ లక్ష్యం కనిపిస్తోందంటూ సోషల్ మీడియాలో జోకులు కూడా పేలాయి. రష్యా%–%ఉక్రెయిన్, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాలను కూడా చిటికెలో ఆపేస్తానంటూ బీరాలు పలికినా అవిప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు గాజాను స్వాధీనం చేసుకునేందుకు, వెనిజులాలోని చమురు నిల్వలను చెర పట్టేందుకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు అంతర్జాతీయంగా కాక రేపుతున్నాయి. రెండో టర్ములో ఇంకా ఏడాదైనా పూర్తవకుండానే ఇన్ని చుక్కలు చూపిన తంపులమారి ట్రంపు 2026లో ఇంకెంత విశ్వరూపం చూపుతారో చూడాలి!

**నిప్పులు చిమ్మి...**
**(ఎలాన్ మస్క్)**

ఈ ప్రపంచ కుబేరునికి 2025 అక్షరాలా ఒక పీడకలగా మిగిలిపోతుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ ట్రంప్ తో కుదిరిన దోస్తీ మూణ్నాళ్ల ముచ్చటగానే ముగిసింది. దాంతో అమెరికాను మళ్లీ గొప్పగా తీర్చిదిద్దేందుకంటూ ట్రంప్ తనకు అప్పగించిన డోజ్ సారథ్యం కూడా అటకెక్కింది. చూస్తుండగానే ట్రంప్ తో మస్క్ విభేదాలు రచ్చకెక్కాయి. వారి రచ్చ నిత్యం వార్తల్లో నిలిచింది. దాంతో మస్క్ కంపెనీలు ఎక్స్, టెస్లా షేర్లు ఈ ఏడాదంతా భారీగా నేల చూపులే చూశాయి. కాకపోతే, ఏదో ఒక రూపంలో నిత్యం పతాక శీర్షికల్లో మాత్రం నిలవడం ఒక్కటే ఆయనకు ఊరట!

**నిరసన పతాక**
**(మరియా కొరీనా మచాడో)**

వెనిజులా విపక్ష నేత. మదురో నియంతృత్వానికి వ్యతిరేకంగా చేసిన మడమ తిప్పని పోరాటానికి ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి ఆమెను వచ్చి వరించింది. దేశాన్ని ప్రజాస్వామ్యం వైపు నడిపే పోరాటంలో అవసరమైతే ప్రాణార్పణకు కూడా సిద్ధమంటూ కొన్నాళ్ల క్రితం ఆమె చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగం అంతర్జాతీయంగా మన్ననలు అందుకుంది. ఆమెకు నోబెల్ బహుమానం నేపథ్యంలో వెనిజులాలో మానవ హక్కుల ఉల్లంఘన, మదురో నియంతృత్వం తదితరాలు మరోసారి చర్చల్లో నిలిచాయి. ట్రంప్ ను వెనక్కి నెట్టి మరీ ఆమె నోబెల్ శాంతి పురస్కారం అందుకోవడం విశేషం. అయితే, 'వెనిజులా ప్రజాస్వామిక పోరాటానికి ఇస్తున్న నిరంతర మద్దతుకు' గాను ఆమె తన పురస్కారాన్ని ట్రంప్ కు అంకితం చేయడం విశేషంగా నిలిచింది. మచాడో తరపున ఆమె కూతురు ఇటీవలే నోబెల్ పురస్కారాన్ని అందుకున్నారు.

**కుట్రలకు బలి**
**(షేక్ హసీనా)**

బంగ్లాదేశ్ లో తెర వెనక కుట్రలకు బలైన మరో నేతగా నిలిచిన మాజీ ప్రధాని. భారత్ తో నిత్యం సత్సంబంధాలు కొనసాగించడమే ఆమె పాలిట శాపమైంది. విద్యార్థులు, యువత మాటు మతోన్మాద, భారత వ్యతిరేక శక్తులు ఆజ్యం పోసిన అల్లర్లకు ప్రధాన లక్ష్యంగా మారారు. ప్రధాని పదవిని, దేశాన్ని వీడి భారత్ కు పారిపోయి వచ్చారు. అనంతరం పలు నేరాలపై అక్కడి కోర్టు ఆమెకు మరణశిక్ష తో సహా పలు కఠిన శిక్షలు విధించాయి. ఆమె పార్టీ అవామీ లీగ్ గుర్తింపు కూడా రద్దయింది. 15 ఏళ్లపాటు దేశాన్ని పాలించిన హసీనా ఇప్పుడు 78 ఏళ్ల వయసులో పొరుగు దేశంలో చివరి రోజులు గడపాల్సిన పరిస్థితిలో పడ్డారు.

**నారీ శక్తులు**
**(వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషి)**

నారీ శక్తికి ప్రతిరూపాలు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాక్ లో మన సైన్యం సాగించిన విధ్వంసం తాలూకు విశేషాలను ఎప్పటికప్పుడు మీడియాకు వివరి స్తూ 3 రోజుల పాటు ప్రపంచమంతటి దృష్టినీ ఆకర్షించారు. పాక్ తప్పుడు ప్రచారాలను రుజువులతో సహా ఎండగట్టారు. యుద్ధరంగంలోనే గాక మీడియా వార్ లో కూడా భారత్ ను తిరుగులేని స్థాయిలో నిలిపారు. దాంతో వారి పేర్లు చాలా రోజుల పాటు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచాయి. అంతర్జాతీయ సైనిక కవాతులో భారత దళానికి సారథ్యం వహించిన తొలి మహిళా ఆఫీసర్ అన్న రికార్డు సోఫియాది. కాగా వైమానిక దళంలో ఉజ్వలమైన కెరీర్ తో దేశ మహిళలకు స్ఫూర్తినిచ్చారు వ్యోమిక.

**వ్యోమ వీరుడు (శుభాంశు శుక్లా)**

ఆక్సియం – 4 మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఆ ఘనత సాధించిన తొలి భారతీయునిగా చరిత్ర సృష్టించారు. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలో కాలు పెట్టిన రెండో భారతీయుడు ఆయనే కావడం విశేషం. ఈ ఏడాది మన నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్ 10 పేర్లలో చేరారు. వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ అయిన శుభాంశు అంతరిక్ష యాత్ర దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో ఆ రంగం పట్ల ఎనలేని ఆసక్తిని పెంచింది.

**జపాన్‌లో నారీ భేరి (సనాయే టకైచీ)**

ఈ అక్టోబర్ లో జపాన్ ప్రధానిగా ఎన్నికయ్యారు. ఆ ఘనత సాధించిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. రాజకీయ రంగంలో స్త్రీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూసే సంప్రదాయం ప్రబలంగా ఉన్న జపాన్ లో ఇది నిజంగా అనూహ్యమే. అయితే టకైచీ కేబినెట్ మాత్రం పూర్తిగా పురుషులతోనే కిటకిటలాడిపోవడం విశేషం. దాంతో, స్త్రీ శక్తిపరంగా నిజమైన మార్పులను ఊహించిన వారంతా ఆశాభంగమే చెందారు.

**నూతన సారథి (పోప్ లియో 14)**

పోప్ ఫ్రాన్సిస్ మరణానంతరం సుదీర్ఘ ఎంపిక ప్రక్రియ అనంతరం వాటికన్ పగ్గాలు చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోమన్ కాథలిక్కులకు సారథిగా గత మే నెలలో కొలువుదీరారు. అమెరికా ఖండం నుంచి వచ్చిన తొట్ట తొలి పోప్ గా కొత్త చరిత్ర సృష్టించారు.

**అప'హాస్యం' (సమయ్ రైనా, రణ్ వీర్ అలహాబాదియ)**

హాస్యం కాస్తా శ్రుతి మించితే ఏమవుతుందో ఫేమస్ యూట్యూబర్ రణ్ వీర్, స్టాండప్ కమెడియన్ రైనా వివాదం నిరూపించింది. తల్లిదండ్రులు, పిల్లల గురించి లైంగికపరంగా అత్యంత అసభ్యమైన కామెంట్లు, దివ్యాంగుల గురించి చౌకబారు వ్యాఖ్యలతో ప్రసారమైన వీరి పాడ్ కాస్ట్ లు అందరి ఆగ్రహానికి గురయ్యాయి. చివరికి విషయం అంటున్న న్యాయస్థానం దాకా చేరింది. కోర్టు వాళ్లకు పదేపదే అక్షింతలు వేయాల్సి వచ్చింది. క్రియేటివ్ ఫ్రీడం పేరిట వెర్రితలలు వేసే పోకడలను భారత సమాజం హర్షించబోదని ఈ ఎపిసోడ్ మరోసారి చాటింది.

**కాసుల వర్షమే (టేలర్ స్విఫ్ట్)**

సూపర్ సింగర్ టేలర్ స్విఫ్ట్ ఈ ఏడాది అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. ఆమె 'ఎరాస్' అత్యధిక కలెక్షన్లు కొల్లగొట్టిన సింగిల్ టూర్ గా కొత్త చరిత్ర సృష్టించింది. ఈ షోలో భాగంగా స్విఫ్ట్ ఏకంగా ఐదు ఖండాల్లో 149 షోలు చేసి అభిమానులను ఉర్రూతలూగించారు. దాంతో 'ఎరాస్' షో దాదాపుగా 200 కోట్ల డాలర్ల కలెక్షన్లు రాబట్టి ఔరా అనిపించింది.

# 5 నుంచి ఆందోళన

దిల్లీ

యూపీయే పాలనలో తీసుకువచ్చిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (ఎంజీ నరేగా) స్థానంలో కేంద్ర సర్కారు తీసుకువచ్చిన కొత్త చట్టంపై జనవరి 5 నుంచి దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. వీబీ జీ రామ్ జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని కేంద్ర సర్కారు వెనక్కి తీసుకునేలా ఈ పోరాటం కొనసాగించనుంది. శనివారం ఇక్కడి ఇందిరాభవన్‌లో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేతలు– సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల ఆధ్వర్యంలో జరిగిన పార్టీ అత్యున్నత విధాన నిర్ణాయక మండలి.. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ఈమేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఉపాధి హామీ పథకానికి మద్దతుగా నాయకులంతా ప్రమాణం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుంటామని, గ్రామీణ కూలీల హక్కులను, మహాత్మాగాంధీ పేరును కాపాడతామని శపథం చేశారు. సంబంధిత శాఖ మంత్రితోగానీ, మంత్రివర్గంతోగానీ చర్చించకుండా ప్రధాని మోదీ ఎంజీ నరేగాను రద్దు చేయాలని ఏకపక్షంగా నిర్ణయించారని, ఇది కూడా మరో పెద్దనోట్ల రద్దులాంటిదేనని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థపై జరిగిన పెనుదాడిగా దీనిని అభివర్ణించారు. సమావేశానంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాల నుంచి, పేదలనుంచి డబ్బు లాగేసుకొని ఆ మొత్తాన్ని అదానీకి అప్పగించడమే కొత్త చట్టం ప్రధానోద్దేశమని, అందుకే పోరాడాలని నిర్ణయించామని ప్రకటించారు.

అధికారం, ఆర్థిక వనరులు కేంద్రం గుప్పిట్లోనే

"నరేగా పేదలకు పనిహక్కు కల్పించింది. కూలీలకు కనీస వేతనాలు లభించేవి. ఇది పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజకీయ నేతృత్వంతోపాటు, ఆర్థిక వనరులు కల్పించింది. మోదీ ఆ హక్కులను తీసేసుకున్నారు. రాష్ట్రాల నుంచి డబ్బు లాగేసుకోవడం ద్వారా సమాఖ్య వ్యవస్థపైనా దాడిచేశారు. ఇప్పుడు కేంద్రమే మొత్తం అధికారం, ఆర్థిక వనరులను గుప్పిట్లో పెట్టుకుంటోంది. ఈ కొత్త పథకం హక్కు ఆధారిత పనిని ధ్వంసంచేస్తుంది. దానివల్ల పేదలకు తీరని నష్టం జరుగుతుంది. అంతా వన్‌మ్యాన్ షో జరుగుతోంది. పేదల డబ్బులు అదానీకి అప్పగించడమే కొత్త పథకం ఉద్దేశం" అని రాహుల్ ధ్వజమెత్తారు.



**ఇప్పుడూ దిగిరాక తప్పదు**

మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు, ప్రతిపక్షాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చిన కేంద్రం వాటిని ఎలా వెనక్కి తీసుకుందో ఈ కొత్త చట్టం విషయంలోనూ అలాగే చేయక తప్పదని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ తమకు మద్దతిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. "కొవిడ్ సమయంలో ఎంజీనరేగా లేకపోతే లక్షలమంది ప్రాణాలు కోల్పోయేవారు. హక్కు రూపంలో పేదలకు లభించినదానిని మోదీ ప్రభుత్వం లాగేసుకుంది. పేదలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కేంద్రం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. సాగు చట్టాల రద్దుకోసం రైతులు, ప్రతిపక్షాలు చేసిన పోరాటాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఇప్పుడూ అదే పరిస్థితి ఎదురవుతుంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రకటించుకుంటూ పాత పథకాన్ని ఎందుకు రద్దుచేశారు? మీదగ్గర ఇంత డబ్బు ఉన్నప్పుడు, అదానీ, అంబానీలాంటి ధనవంతులు బ్యాంకులనుంచి ఎంత కావాలంటే అంత రుణాలు తీసుకొని వాటిని ముంచుతున్నప్పుడు, గ్రామీణ కూలీలకు ఇవ్వడానికి 30% నిధులు లేవా? పథకం నుంచి జాతిపిత గాంధీ పేరు తొలగించడం తీవ్ర అవమానకరం. మోదీకి గాంధీ కుటుంబం పేరేకాదు చివరకు మహాత్మాగాంధీ పేరుకూడా నచ్చడంలేదు" అని ఖర్గే విమర్శించారు. దివంగత నేతలకు సీడబ్ల్యూసీ నివాళులర్పించింది.

**హాజరైన రేవంత్, రాజనరసింహ**

సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనరసింహ, ఏపీ నుంచి రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ప్రారంభానికి ముందు ఖర్గే, సోనియా, రాహుల్‌లకు రేవంత్ నమస్కరించి కాసేపు ముచ్చటించారు. ఓవైపు సమావేశం జరుగుతుండగా.. పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు బయట నిరసనలు చేపట్టారు. కర్ణాటక ముఖ్యమంత్రి పదవిని తమ నాయకుడికి కట్టబెట్టాలంటూ ఆ రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వరన్ మద్దతుదారులు డిమాండు చేశారు.

## గ్రామీణ క్రెడిట్ స్కోర్‌తో అప్పు!?

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో క్రెడిట్ సౌకర్యాన్ని మెరుగుపరచడం ద్వారా సమగ్ర ఆర్థిక వృద్ధిని సాధించవచ్చని ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భావిస్తున్నాయి. ఈ క్రమంలో క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు (సీఐసీ) ప్రతిపాదించిన 'గ్రామీణ క్రెడిట్ స్కోర్'లో నాన్–క్రెడిట్ డేటాను చేర్చాలనే ఆలోచన కీలకంగా మారనుంది.

బడ్జెట్ ప్రతిపాదనలు

2025–26 కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. గ్రామీణ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి ప్రత్యేకమైన 'గ్రామీణ క్రెడిట్ స్కోర్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ రంగ బ్యాంకులను ఆదేశించింది. దీన్ని అనుసరించి సిబిల్, ఈక్విఫాక్స్, ఎక్స్‌పీరియన్ వంటి ప్రముఖ సీఐసీలు తమ సొంత గ్రామీణ క్రెడిట్ స్కోర్‌లను రూపొందించడం ప్రారంభించాయి. ప్రస్తుతం ఈ స్కోర్లు కేవలం గతంలో తీసుకున్న అప్పుల చెల్లింపులు, క్రెడిట్ మిక్స్, వినియోగం వంటి సంప్రదాయ పారామీటర్ల ఆధారంగానే లెక్కించబడుతున్నాయి.

**నాన్ క్రెడిట్ డేటా ఆవశ్యకత**

గ్రామీణ ప్రాంతాల్లోని మెజారిటీ ప్రజలు 'థిన్ ఫైల్' కేటగిరీ కిందకు వస్తారు. అంటే వీరికి గతంలో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న చరిత్ర చాలా తక్కువగా ఉంటుంది లేదా అసలు ఉండదు. కేవలం రుణ చరిత్రపైనే ఆధారపడితే, వీరికి బ్యాంకులు అప్పు ఇవ్వడానికి వెనుకాడతాయి. ఈ అడ్డంకిని అధిగమించడానికి సీఐసీలు ఆర్‌బీఐ, ప్రభుత్వాన్ని నాన్ క్రెడిట్ డేటా వినియోగానికి అనుమతించాలని కోరుతున్నాయి. ఇందులో ప్రధానంగా..

విద్యుత్తు బిల్లుల చెల్లింపులు

నీటి పన్ను, గ్యాస్ సిలిండర్ చెల్లింపులు

ల్యాండ్‌లైన్, మొబైల్ బిల్లులు వంటి యుటిలిటీ చెల్లింపులను పరిగణనలోకి తీసుకుంటారు.

**ప్రయోజనాలు**

యుటిలిటీ బిల్లుల చెల్లింపు రికార్డులను క్రెడిట్ స్కోర్‌లో చేర్చడం వల్ల చాలానే ప్రయోజనాలు ఉన్నాయి. ఒక వ్యక్తి క్రమం తప్పకుండా విద్యుత్ లేదా మొబైల్ బిల్లులు చెల్లిస్తున్నారంటే, అతనికి ఆర్థిక క్రమశిక్షణ ఉందని అర్థం. ఇది రుణగ్రహీత 'క్రెడిట్‌వర్తినెస్'ను అంచనా వేయడానికి సహాయపడుతుంది. గతంలో బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న వారికి కూడా క్రెడిట్ స్కోర్ లభించడం వల్ల వారు సులభంగా రుణాలు పొందవచ్చు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణగ్రహీతల ప్రవర్తనను లోతుగా విశ్లేషించడం ద్వారా మొండి బకాయిల ముప్పును తగ్గించుకోవచ్చు.

**చట్టపరమైన, సాంకేతిక సవాళ్లు**

ప్రస్తుతం సీఐసీలు 2005 క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) యాక్ట్ పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రస్తుత నియమాల ప్రకారం, కేవలం ఆర్థిక లావాదేవీల డేటాను మాత్రమే సేకరించే వీలుంది. నాన్ క్రెడిట్ డేటాను వాడాలంటే ఈ చట్టపరమైన నిబంధనల్లో మార్పులు లేదా ప్రత్యేక అనుమతులు అవసరం. అందుకే సీఐసీలు తమ అభ్యర్థనలో సీఐసీఆర్‌ఏ చట్టపరిధిని గౌరవిస్తూనే, కాలానుగుణంగా మార్పులు చేయాలని కోరుతున్నాయి. గ్రామీణ భారతం డిజిటల్ చెల్లింపుల వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో యుటిలిటీ బిల్లుల వంటి డేటాను క్రెడిట్ స్కోరింగ్‌లో చేర్చడం అనేది ఒక విప్లవాత్మక నిర్ణయం అవుతుంది. ఇది కేవలం బ్యాంకులకే కాకుండా చిరు వ్యాపారులు, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు సరసమైన వడ్డీకి రుణాలు అందేలా చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై సానుకూల నిర్ణయం తీసుకుంటే అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది.

## పాలన, సంస్కరణలపై విస్తృత చర్చలు

దిల్లీ




వికసిత భారత్ లక్ష్య సాధనలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసరించాల్సిన వ్యూహాలు, విద్య, మానవ వనరులు, నైపుణ్యాభివృద్ధి, పాలన, సంస్కరణలు తదితరాలపై విస్తృత చర్చలు శనివారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ప్రధాని మోదీ అధ్యక్షతన జరుగుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల(సీఎస్) జాతీయ సదస్సు దీనికి వేదికగా మారింది. జాతీయాభివృద్ధి ప్రాథమ్యాలకి సంబంధించి కొనసాగే నిర్మాణాత్మకమైన, సుస్థిరమైన సంప్రదింపుల ప్రక్రియ కేంద్రం–రాష్ట్రాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని, ప్రస్తుత సదస్సు ఇందుకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. తొలి రోజు సదస్సు విశేషాలను ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. పాలన, సంస్కరణలు తదితర అంశాలపై లోతైన చర్చలు జరిగినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శులు పి.కె.మిశ్ర, శక్తికాంత దాస్, కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి టి.వి.సోమనాథన్, నీతి ఆయోగ్ సభ్యులు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు (సీఎస్) పాల్గొన్నారు. సదస్సు షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రకారం...ఆరు ప్రత్యేక సెషన్లు జరగనున్నాయి. పూర్వ ప్రాథమిక విద్య, నైపుణ్యాలు, ఉన్నత విద్య, క్రీడలు, విద్యేతర కార్యక్రమాలు, పాలనా వ్యవహారాల్లో సాంకేతికత, మార్కెట్ల అనుసంధానత, ఆత్మనిర్భర్ భారత్ తదితరాలపై ప్రత్యేక దృష్టిని సారించనున్నారు. సీఎస్‌ల జాతీయ సదస్సును గత నాలుగేళ్లుగా ప్రతి ఏడాదీ నిర్వహిస్తున్నారు.

## కవచ్ లక్ష్యాన్ని చేరలేకపోయిన రైల్వే

దిల్లీ



దేశంలో ప్రధానమైనవైన దిల్లీ–ముంబయి, దిల్లీ–హావ్‌డా రైలు మార్గాల్లో 'కవచ్' ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థను ఈ నెలాఖరులోగా ఏర్పాటు చేయాలన్న లక్ష్యాన్ని రైల్వేశాఖ చేరుకోలేకపోయింది. ఇది 2026లో పూర్తవుతుందనే ఆశాభావంతో అధికారవర్గాలు ఉన్నాయి. రైళ్లు ప్రమాదాల బారిన పడకుండా లోకోపైలట్లకు సహాయపడటంలో కీలకపాత్ర పోషించే కవచ్ వ్యవస్థను దేశీయంగా రూపొందించి దశలవారీగా విస్తరిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ రెండు మార్గాల్లో పనులు 25% పనులు పూర్తయి, వాడుకునేందుకు వీలుగా సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన చోట్ల ఆయా పరికరాలు, సామగ్రి అమరిక చాలావరకు పూర్తయింది. నిజానికి ఈ మార్గాల్లో పనులు 2025 మార్చికే పూర్తికావాలి. తర్వాత గడువును డిసెంబరు వరకు పెంచారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అడిగిన ప్రశ్నకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల లోక్‌సభలో బదులిచ్చారు. "దిల్లీ–ముంబయి మార్గంలో 738 రూట్ కి.మీ., హావ్‌డా మార్గంలో 633 రూట్ కి.మీ. మేర కవచ్ 4.0 ప్రారంభమైంది. మిగిలిన చోట్ల పనులు జరుగుతున్నాయి. 7,129 కి.మీ. మేర ఆప్టికల్ ఫైబర్ కేబుల్ పనులు, 800 టెలికం టవర్ల పనులు పూర్తయ్యాయి. 4,154 రైలింజన్లలో, 860 స్టేషన్లలో పరికరాల బిగింపు పూర్తయింది" అని వివరించారు. ద.మ.రైల్వేలో 1,465 రూట్ కి.మీ. మేర కవచ్ 3.2ను విజయవంతంగా పరీక్షించినట్లు రైల్వేశాఖ తెలిపింది. దేశంలో స్వర్ణ చతుర్భుజి మార్గాల్లో 15,512 రూట్ కి.మీ. మేర కవచ్ అమల్లోకి వచ్చింది.




## శర్వానంద్ చేతుల మీదుగా 'కాగితం పడవలు' టీజర్ లాంచ్.. హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తాజాగా 'కాగితం పడవలు' చిత్ర టీజర్‌ను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో వర్ధన్, కృష్ణప్రియ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్ మరియు నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించారు. టీజర్ విడుదల సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. ఎలాంటి సినీ నేపథ్యం లేకపోయినా ప్యాషన్‌తో సినిమా తీసిన దర్శకుడు తుకారాంను అభినందించారు. టీజర్ చాలా నిజాయితీగా, ఆసక్తికరంగా ఉందని, హీరో వర్ధన్ తన మొదటి సినిమా అనిపించకుండా అద్భుతంగా నటించాడని ప్రశంసించారు. "ప్రేమ నిప్పులాంటిది.. అది జీవితానికి వెలుగునిచ్చే దీపం అవ్వచ్చు లేదా దహించే కార్చిచ్చు కావచ్చు" అనే డైలాగ్‌తో సాగిన ఈ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, హార్ట్ టచింగ్ ఎమోషన్స్, %ూ×ూ%. నౌఫల్ రాజా అందించిన నేపథ్య సంగీతం మరియు రుద్రసాయి విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం. హిమ బిందు పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

## బిగ్‌బాస్ వల్ల నాగార్జునకి పెద్ద ఫ్యాన్ అయిపోయా : సంజన



"ఓ ఐదేళ్ళ క్రితం నా ప్రమేయం లేకుండా జరిగిన ఓ సంఘటన నా జీవితాన్ని,కెరీర్ ని ఒక కుదుపు కుదిపేసింది. అయితే స్వతహా నేను ఫైటర్ ని. అందుకే ప్రతికూల పరిస్థితులతో నేను పెద్ద పోరాటమే చేశాను. చివరికి విజేతగా నిలిచాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు బిగ్ బాస్ సీజన్-9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన ప్రముఖ హీరోయిన్ సంజనా గల్రాని. ఒడిదుడుకుల్లో తన వెన్నంటి నిలిచిన తన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఆమె ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బిగ్ బాస్ సీజన్ - 9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన సంజన మీడియాతో ప్రత్యేకంగా సమావేశమై, బిగ్ బాస్ అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. బిగ్ బాస్ నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని, ఈ అనుభవంతో తన కెరీర్ లో ఫ్రెష్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నానని ఆమె తెలిపారు. ముఖ్యంగా జీవితంలో తాను మళ్ళీ గర్వంగా తలెత్తుకుని తిరిగేందుకు కారణంగా నిలిచిన బిగ్ బాస్ కి ఎప్పటికీ ఋణపడి ఉంటానని సంజనా ప్రకటించారు. బిగ్ బాస్ హోస్ట్ అక్కినేని నాగార్జునకు ఈ షోలో పాల్గొన్నాక మరింత పెద్ద ఫ్యాన్ అయిపోయానని ఆమె పేర్కొన్నారు. ఇకపై తెలుగు సినిమాలపై మరింత దృష్టి సారిస్తానని, ఇప్పటికే కొన్ని ఎంక్వైరీస్ వచ్చాయని అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ "బుజ్జిగాడు మేడ్ ఇన్ చెన్నై"లో త్రిష చెల్లెలిగా నటించిన సంజనా.... ఆ చిత్రంలోని ఓ పాపులర్ డైలాగ్ చెప్పి, అభిమానులను అలరించారు. తనను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరూ గర్వపడేలా ఇకపై నడుచుకుంటానని సంజనా అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 'విజనరీ వౌస్' కి సంజనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## స్టెప్పులతో అదరగొట్టిన చిరు-వెంకీ.. మన శంకరవరప్రసాద్‌గారు సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ సంక్రాంతికి అసలైన పూనకాలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ఒక కీలకమైన అతిథి పాత్రలో మెరవనుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా సినిమా నుంచి మాస్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా నుంచి 'ఆర్ యూ రెడీ' అంటూ సాగే పాట ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటలో చిరంజీవి తన మార్క్ గ్రేస్‌తో, వెంకటేష్ తనదైన స్టైల్‌తో సందడి చేస్తున్నారు. ఈ సాంగ్ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ కంప్లీట్ మాస్ సాంగ్‌ను డిసెంబర్ 30న విడుదల చేయనున్నారు.






## సల్మాన్ 60వ బర్త్‌డే.. చిరంజీవి స్పెషల్ విషెస్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నేడు (డిసెంబర్ 27న) 60వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ సందర్భంగా అతడికి పలువురు ప్రముఖులు పర్సనల్‌గా, సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తన స్నేహితుడికి ఎక్స్ (ట్విటర్) వేదికగా విషెస్ తెలియజేశారు.

హ్యాపీ బర్త్‌డే

నా ప్రియమైన సోదరుడికి 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్న సల్లూభాయ్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ఏడాది ఆయురారోగ్యాలతో పాటు అపారమైన సంతోషం, ప్రేమ పొందాలని మనసారా కోరుకుంటున్నాను. నువ్వు లక్షలాదిమందికి ఒక ఇన్‌స్పిరేషన్.. నిన్ను స్నేహితుడని పిలవడం మాలాంటివారికి దక్కిన అదృష్టం.

ఎంజాయ్ చెయ్

నువ్వు మరెన్నో విజయాలు అందుకోవాలి, సుఖసంతోషాలతో గడపాలి. ఈ ప్రత్యేకమైన రోజును హ్యాపీగా ఎంజాయ్ చెయ్ అంటూ సల్లూ భాయ్‌తో దిగిన ఫోటో షేర్ చేశారు. కాగా చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' మూవీలో సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించాడు. సినిమాల విషయానికి వస్తే చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర', 'మన శంకర వరప్రసాద్‌గారు' మూవీస్ చేస్తున్నారు. సల్మాన్.. 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' మూవీ చేస్తున్నాడు.

## రూ. 1800 కోసం ఆ పని చేశా.. ఈ క్షణం చనిపోయినా ఓకే : అరియానా



అరియానా గ్లోరీ.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు ఇది. ఆర్జీవీని ఇంటర్వ్యూలో చేసి బోల్డ్ యాంకర్ గా గుర్తింపు తెచ్చుకున్న అరియానా, ఆ క్రేజ్‌తోనే బిగ్ బాస్ షోలో కంటెస్టెంట్‌గా ఎంపికైంది. బిగ్‌బాస్ నాలుగో సీజన్‌లో పాల్గొని..తనదైన ఆటతీరుతో అందరిని ఆకట్టుకుంది. ఈ షో నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు వెబ్ సిరీస్‌లు, సినిమాలతో పాటు టీవీ షోలు కూడా చేస్తూ బీజీ అయిపోయింది. తాజాగా ఈ బోల్డ్ బ్యూటీ ఓ టీవీ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్‌తో పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

అందుకే పేరు మార్చుకున్నా నా అసలు పేరు అరియానా కాదు. మా అమ్మనాన్నలు నాకు అర్చన అని పేరు పెట్టారు. అయితే కష్టాలు ఎక్కువ అవ్వడంతో నేనే పేరు మార్చుకున్నా. అరియానా పేరుతో ఇప్పుడు హ్యాపీగా ఉన్నాను. మన జీవితంలో ఏం జరగాలో ముందే రాసిపెట్టి ఉంటుంది. నేను అనుకోకుండా యాంకర్ అయ్యాను. ఒక రోజు నేను, మా చెల్లి టీవీ చూస్తుంటే.. యాంకర్స్ కావలెనన్న ప్రకటన వచ్చింది. అది చూసి నేను ఆడిషన్స్‌కి వెళ్లాను. అదృష్టం కొద్దీ సెలెక్ట్ అయ్యాను. అక్కడ నుంచి చిన్న చిన్న అవకాశాలతో ఈ స్థాయికి చేరుకున్నాను. డబ్బుల కోసం నేను రకరకాల జాబులు చేశా. లైన్‌లో నిలబడి పన్నీరు చల్లేందుకు కూడా వెళ్లాను. అప్పుడు నాకొచ్చే జీతం రూ. 1800 మాత్రమే. రూమ్ రెంట్ రూ. 3000. ఒకసారి అద్దె కట్టేందుకు డబ్బులు జమ చేయగా.. ఓ అమ్మాయి దొంగతనం చేసింది. దీంతో చాలా ఇబ్బంది పడ్డా. డబ్బులు సరిపోకపోవడంతో ఒకేసారి ఐదారు జాబులు చేశా. ఇప్పుడు నేను బెటర్ పొషిషన్‌లో ఉన్నాను. ఇక నీకు ఏ దేవుడు అంటే ఇష్టం అని యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. 'మా అమ్మ నన్ను క్రిస్టియన్‌లా పెంచింది. కానీ ఈ మధ్య నాకు సుబ్రహ్మణ్య స్వామి అంటే చాలా ఇష్టం పెరిగింది. ఆయన ప్రత్యక్షమై ఏం కావాలని అడిగితే.. నన్ను తీసుకెళ్లిపో అని చెబుతా. దేవుడే వచ్చి అడిగాక ఇంకేముంది?. నేను ఇప్పుడు చాలా హ్యాపీగా ఉన్నా. ఇప్పటికిప్పుడు చనిపోయినా నాకు ఓకే' అని అరియానా ఎమోషనల్‌గా చెప్పుకొచ్చింది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com